Reg. No. 1118

విడిపత్రిక అంన్నర.

యునైటెడ్ కెమికల్ డైమండ్ వర్క్సు.
ప్యాక్టరీ మధురరోడ్డు తిరుచినాపల్లి
కార్యాలయము 129 పెద్దబజారు తిరుచినాపల్లి.
చంద్రా క్వాలిటీ వజ్రములు
ఉపయోగించుటకు ప్రతీతి చెందినవి
అన్నివూళ్లలో పరాయివ్యాపారులవద్ద దొరకును
నమ్మకమైన సీరీ లోట్టు
మా॰ శ్రీ॰ రామలు శెట్టి M.S. కృష్ణమూర్తి శెట్టి
ప్రపృయిటర్లు
N. ఆదినారాయణ శెట్టి N. రంగరాజులు నాయుడు.

316066

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA ROW

VOL. 31. THE ANDHRA PATRIKA MADRAS, MONDAY, 10-7-1944 No 86

ఆంధ్ర పట్టభద్రులకు విన్నపము

రేపు జరుగబోవు ఆంధ్ర విశ్వకళాపరిషత్తు సెనేటు ఎన్నికల యందు రిజిస్టర్డు పట్టభద్రులస్థానములలో ఒకదానికి నేను అభ్యర్థిగా నిలచుచున్నాను. ఆంధ్ర పట్టభద్రసోదరు లెల్లరును నాకు తోడ్పడ ప్రార్థన.

నూజివీడు, 3—7—44. } రంగయ్యప్పారావు బహద్దరు, ఎం. ఏ., ఉయ్యూరు కమారరాజా.

కేన్ రక్షణశ్రేణిపై విజృంభణ

వైర్ నదిమీదుగా మిత్రబల స్థావర వ్యాప్తి

జనపదములు కొన్ని మిత్రసేనల వశమైనవి

లండను, జులై 8: బ్రిటిష్ సేనలు కేన్ రక్షణలపై నేడు దయం తెల్లవారికట్లవిజృంభించినవి. పురోగమనం చాల సంతృప్తికరంగా సాగిపోతున్నదని ఒక బ్రిటిషుమిలిటరీ అధికారి చెప్పెనని రాయిటరు ప్రత్యేకవిలేఖరి అంటున్నాడు. జర్మనులు తెగబడి ప్రతిఘటన సాగిస్తున్నారు. బ్రిటిషు సేనల పురోగమనవేగాన్ని త్గించవలెనని వారి ప్రయత్నం.

నేడుదయం 8 గంటలమ్యేలోపుగానే, హోరోవిల్, గ్రూచీ, బూర్గోన్ గ్రామాలు మిత్రదళముల చేజిక్కినవి. జర్మనుల టాంకుబలంవల్ల ప్రతిఘటనలో అత్యధిక భాగం సాగుతున్నది.

లండను, జులై 8: కేన్ పట్టణ కేంద్రానికి 150 గజాల దూరంలో గల గుట్టపై మిత్రబలములు పరిస్థితిని పదిలం చేసుకుంటున్నవి. అన్ని కత్తులలో పురోగమనం సాగుతున్నది కేన్ పైపుగా కొంత జర్మన్ సంచారం వుంటున్నది. కేన్ లో నుంచి జర్మనులు వెళ్లిపోతున్నారనీ, లేదనీ యేసంగతీ చెప్పడానికి యిప్పటికప్పుడే వీలుపడదు.

అన్ని రంగములందును మిత్రదళచర్యలు సఫలమౌతూ వున్నవని సుప్రీం కార్యాలయ ప్రకటన. లాపోయెలో మిత్రగస్తీ దళములున్నవి. అక్కడి ఉన్నత ప్రదేశమంతా మిత్రబలవశమై వున్నది. వైర్ నది నీరుగా డాయేవరకు మిత్రబల స్థావరం వ్యాపించింది. ఆగ్రామానికి కొంటాన్ జనపదానికి మధ్యగల వైర్ తాలె కాల్వ వరకు మిత్రదళములు కొన్ని పురోగమించినవి. కేన్ ఉత్తరాన జరిగిన భీకర యుద్ధంలో కంటెస్ట్, ఎల్రోస్, హోరోవిల్ గ్రామాలనుండి జర్మన్లు తరిమివేయబడిరి.

ఈ పురోగమన వార్తను జర్మన్ ప్రకటన ధృవపరుస్తున్నది.

డాయెలో కలయిక

కేన్ ఉత్తరాన దెబ్బతీసి బ్రిటిష్, కెనడా గస్తీదళములు పట్టణకేంద్రంలో 1½ మైళ్ల దూరంలోకి వచ్చి చేరినవి. 7 మైళ్ల రంగం పొడవునా ఒక మైలుదూరం మిత్రబల పురోగమనం జరిగింది. డాయెలో అమెరికన్ దళములు వచ్చి కలుసుకున్నవి. డాయె జనపదం వాటి వశమైంది.

లండను, జులై 9: కేన్ పట్టణం వెలుపలికి మిత్రదళములు వచ్చివున్నవని తెలిసినవార్త, పట్టణకేంద్రానికి మైలుదూరంలో మిత్రదళములున్నవని సుప్రీం కార్యాలయం ప్రకటించడం ద్వారా గృహీతమైంది. ఈకార్యంలో రెండవ బాంబర్ దళాన్ని రోమెల్ వినియోగిస్తున్నాడు.

అంతర్జాతీయ ఆర్థికనిధి

వెద్దదేశాలుచెల్లింపవలసిన కోటాల నిర్ణయం

బ్రెటనువుడ్సు, జులై 8:— శుక్రవారం రాత్రి జరిగిన అంతర్జాతీయ ఆర్థికనిధిసభ్యుల సమావేశంలో పెద్దరాజ్యాలు చెల్లింపవలసిన మొత్తముల కోటా తాత్కాలికంగ నిర్ణయింపబడినదని తెలియుచున్నది. అమెరికా 250 కోట్ల డాలర్లు, బ్రిటను 180 కోట్లడాలర్లు, రష్యా 100 కోట్ల డాలర్లు, చైనా 6 కోట్ల డాలర్లు, ఇండియా ఫ్రాన్సులు చెరి 8 కోట్ల డాలర్లు, చెల్లింపవలయునని నిర్ణయమైనట్లు విషయజ్ఞులు తెలుపుచున్నారు. ఈ విధంగా ఈ 6 పెద్దదేశాలు మొత్తమీద 80 కోట్ల డాలర్లు చెల్లించును. ఒక్కొక్క దేశం చెల్లించు మొత్తమునుబట్టి పాలకవర్గమున ఆ దేశపు ప్రతినిధుల సంఖ్య నిర్ణయమగును.

ఒక్కొక్క దేశంలో నిలవయున్న బంగారము, యుద్ధానికి పూర్వం ఆదేశం జరుపుచున్న విదేశవ్యాపారపు లెక్కలను ఆధారంగ గైకొని పై తెలుపబడిన కోటాలు నిర్ణయింపబడెననియు, ఈ కోటా నిర్ణయం ఖాయమైనదిగ పరిగణింపకూడదని తెలుపబడుచున్నది. యుద్ధానికి పూర్వం రష్యా చైనాలు విదేశాలతో జరుపుచుండిన వ్యాపారం అల్పంగ వుండినను యుద్ధానంతరం వారి విదేశవ్యాపారం అధికము కాగలదను భావంపై పై కోటాల నిర్ణయం జరిగినది. భారతదేశం 347 లక్షలు డాలర్లు చెల్లింపవలసి యుండునని మొదట తలవబడెను. కాని ఈ మొత్తం మూడు కోట్లకు తగ్గింపబడినది. ప్రతిదేశం చెల్లించు మొత్తంలో నాల్గవవంతుకు విదేశపు ఎక్సుఛేంజీలను కొనుటకు ఆదేశానికి అర్హతి ఏర్పడుచుండుటచే ఈ మొత్తముల నిర్ణయం మిగుల ప్రాముఖ్యమైనదిగ పరిగణింపవలసి యున్నది.

ఎమ్. ఎన్. రాయికి కార్యవర్గ సభ్యత్వము?

లండన్, జులై 8: ఎమ్. ఎన్. రాయ్ గారు వావెలప్రభువు కార్యనిర్వాహక వర్గములో చేరునా? అను విషయమును యిచ్చట విషయాభిజ్ఞులు చర్చించుచున్నారు. రాయ్ గారు రాజప్రతినిధి కార్యవర్గములో చేరెదరని వారు నమ్ముటకు కారణము పార్లమెంటులో కాన్సర్వేటివ్ పార్టీ సభ్యురాలగు మిస్ వార్డు వేసిన ప్రశ్నయె. "భారతదేశములో గ్రేడ్ యూనియను ఉద్యోగముకు బలపరుచుటకుగాను, రాజప్రతినిధి కార్యవర్గములో కార్మికుల ప్రతినిధి నొకని నియమించు ఔచిత్యముగూర్చి ఇండియా మంత్రి రాజప్రతినిధితో సమాలోచనలు జరుపునా?" అని ఆమె అడిగెను. రాయ్ గారు కార్యనిర్వాహక సభ్యత్వమును అంగీకరింపనియెడల నది జన్నుదాసు మెహతా గారికి సంక్రమింపవచ్చును.

(బ. ప్ర. బి.)

నేషనల్ సైంటిఫిక్ బాలన్సులు

ఈ క్రింద తెల్పినవాటిని రమిషన్ వద్దనిమీద అమ్ముటకుగాని మరమ్మతులుగాని, దోపు వ్యాపారస్తులవద్ద నుంచి, స్టాకిస్టులవద్దనుంచి ఆర్డరులు తెచ్చుటకు అనుభవము గల ఏజంట్లు కావలెను: నేషనల్ ఎనలిటికల్ బాలెన్సులు (2) కెమికల్ ఎనలిటికల్ బాలెన్సులు (3) కెమికల్ బాలెన్సులు (4) స్పెసిఫిక్ గ్రావిటీబాలెన్సులు (5) ప్లాటు హారస్ పాస్టుగల హాండ్ బాలెన్సులు (6) డబుల్ లివర్ లెదర్ బాలన్సులు (7) లెటర్ స్కేల్సు (8) టేబిల్ స్కేల్సు (9) ఆటోమాటిక్ పర్సనల్ వెయిట్ స్కేల్సు. ఎనలిటికల్ వెయిట్సు, కెమికల్ వెయిట్సు మొదలగునవి (10) స్క్రూ గేజెస్, పెన్నియర్ కాలిపర్సులు మెషినరీ సామానులు, పై వాటికి అన్ని మరమ్మతులు చేయబడును. ఇంకను ఇతర సైంటిఫిక్ సామానులుగాని, రైలుమిల్లు సామానులుగాని వాటి మరమ్మతులుగాని సరసమైనరేట్లకు నిపుణులగు పనివారలచే అతి శీఘ్రముగచేసి ఇవ్వబడును. వివరములకు:

రావ్ సాహెబ్ వల్లభనేని బాపయ్య చౌదరి,
నేషనల్ కాలేజి బిల్డింగ్సు, మచిలీపట్నము.

మూలధనం కంట్రోల్ విధానం

ప్రభుత్వ ఉద్దేశాలు

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 8: డీర్ఘకాల మూలధన కంట్రోల్ విధానాన్ని ప్రవేశపెడితే ఎలావుంటుందో పరిశీలించి తెలుసుకోడానికి ఇండియాప్రభుత్వం నిర్ణయించుచున్నది. ఇందుకోసం మదరాసు విశ్వవిద్యాలయ ఆర్థికశాస్త్ర అధ్యాపకుడైన పి. జే. థామస్ గారిని ప్రభుత్వం నియమించింది కూడా. ప్రస్తుతం ప్రభుత్వం మూలధన కంట్రోల్ విధానాన్ని "ఇన్ ఫ్లేషన్" ప్రమాదాన్ని అరికట్టడానికే అనుసరిస్తున్నది. పెట్టుబడిదారులకేమాన్ని సైతం దృష్టిలో పెట్టుకొని ఈ విధానాన్ని పునరాలోచించవలసిన సమయం వచ్చిందని ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది. ఇట్టి కంట్రోలు విధానం అమెరికాలో సైతం ఆచరణలో వున్నది. థామస్ గారు పరిస్థితిని సమగ్రంగా పరిశీలిస్తారు. యుద్ధానంతరం సైతం ఈ విధానాన్ని ఆచరణలో వుంచాలని ప్రభుత్వ సంకల్పం.

వ్యవసాయాభివృద్ధికి సిబ్బంది

భారతదేశ వ్యవసాయాభివృద్ధికై ఖారాగెట్ చేసిన ప్రతిపాదనలను అమలు పరచడానికి ప్రత్యేక నిపుణులు, ఇతర సిబ్బంది కలసి దాదాపు 35,000 మంది కావాలని అంచనావల్ల తెలుస్తున్నది. పశుగణాభివృద్ధికై ఇంకొక 25 వేల మంది కావలసి వుంటుంది. 4 లక్షల మంది 'విలేజిగైడ్స్' కావాలి. రాష్ట్రాలలో, కేంద్రంలో కలసి వ్యవసాయ శాఖలలో ప్రస్తుతం 4,000 మంది పనిచేస్తున్నారు. స్వ. వి.

సాంఘిక వివాద పరిష్కారానికి రాజాజీ సూచనలు

గాంధిజీ ఆమోదం పొందినవట

పాకిస్తాన్ విషయమై ప్రజాభిప్రాయ నిర్ణయం

పంచగని, జులై 9: సాంఘిక వివాదమును పరిష్కరించే నిమిత్తమై శ్రీ సి. రాజగోపాలాచారిగారు జిన్నాగారికి కొన్ని సూచనలను జేసివుండెను ఆ సూచనలు మహాత్మగాంధి అనుమతిని పొందినవి.

మొదటి సూచన: భారత స్వాతంత్ర్యాంధ్రము ముస్లింలీగ్ ఆమోదించవలెను. తాత్కాలికంగా కాంగ్రెస్ తో కలసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి లీగ్ సహాయపడవలెను.

రెండవసూచన: యుద్ధానంతరం పశ్చిమోత్తరాన, తూర్పున రాష్ట్రపరిహద్దులలోని (ముసిం ప్రజలు అత్యధిక సంఖ్యాకులు గల) మండలములను ఒక కమిషన్ ద్వారా కేటాయింపు చేయడమౌతుంది.

మూడవ సూచన: ఇట్లు కేటాయింపు కాని ప్రాంతములలో జనవాక్యం నిర్ణయం కావడానికి ఏర్పాటు జరుగవలెను. ఇందులో వ్యక్తి వోటింగు విధానం ద్వారా గానీ లేదా మరొక అనుకూలమైన పద్ధతిని గానీ ప్రజాభిప్రాయాన్ని కనుగొనవచ్చును. హిందుస్థానులో కలిసివుండవలెనా, విడిపోవలెనా అన్న విషయం ఈ నిర్ణయం ద్వారా తెలియవలెను.

2 వ పేజీ చూడుడు

ప్రార్థనకొరకు టౌరాస్ట్రియన్ పాఠశాలా భవనానికి బయలుదేరుతూవున్న గాంధిజీ

పాలెల్ వద్ద సంచలనం

ఉఖుల్ గ్రామములో భీకరపోరాటం

సింహళం, జూలై 8: ఉఖుల్ గ్రామములో భీకరముగా శత్రువు ఎదిరిస్తూ వుండటం, పాలెల్ వద్ద మిత్రసేన రక్షణశ్రేణుల చొచ్చుకొని రావటానికి ప్రయత్నించటం- ఇవి ఇవాళ బర్మాయుద్ధ విశేషాలు.

ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన యిల్లా చెబుతోంది: ఉఖుల్ చుట్టు పట్టుకొన్న చోట్ల యింకా శత్రువు ప్రతిఘటిస్తున్నాడు. తిండిలేక, శక్తిలేక చచ్చిపో

2-వ పేజి చూడుడు

కొత్త ఆర్డినెన్సు

టెక్స్టయిలునిధి స్థాపనకు ఎగుమతిపై కొత్తసుంకాలు

న్యూఢిల్లీ, జులై 8: ఇండియా ప్రభుత్వం కొత్త ఆర్డినెన్సును ప్రవేశపెట్టింది. ఈ ఆర్డినెన్సుకింద "కాటన్ టెక్స్టైల్ నిధి" అనేఒకదాన్ని ప్రభుత్వం స్థాపిస్తుంది. ప్రత్యేకించి ఒకరకం గుడ్డనుగాని, నూలును గాని ఎగుమతి చేస్తున్నప్పుడు దాని గరిష్ఠ ఉత్పత్తి ధరలో నూటికి మూడువంతుల ప్రకారం కొత్త సుంకాన్ని విధించి, ఆ డబ్బుతో ఈ నిధిని నిర్మిస్తుంటారు. ఈ ఆర్డినెన్సు తక్షణమే అమలులోకి వస్తున్నదనికూడా ప్రభుత్వ ప్రకటన తెలుపుతున్నది.

న్యూఢిల్లీ, జులై 8: ఎగుమతిఅయే గుడ్డలపైనా, నూలుపైనా, మిల్లుధరలపై నూటికి మూడువంతుల ప్రకారం కొత్త సుంకాన్ని విధించడానికి ప్రభుత్వం నిర్ణయించుకున్నది. ఎగుమతులకయ్యే ఖర్చులను భరించడానికీ, యంత్రాలు కొనడానికీ, విదేశాలలో భారతదేశ పత్తిని సరించీ, పత్తిపరిశ్రమను గురించి ప్రచారం చేయడానికీ ఈకొత్త నిధిని ప్రభుత్వం వినియోగిస్తుందని తెలుస్తున్నది. (స్వ. వి.)

ఆంధ్రసెనేటు ఎన్నికలు

ఆంధ్రసెనేటు సభ్యుల ఎన్నికలకు ఆ యా జిల్లా కలెక్టరులు రిటర్నింగు ఆఫీసరులుగ నుందురు. వారు స్థానిక సంస్థల నియోజకవర్గములనుండి ఎన్నికలజరిపెదరు.

విల్నానగరవీధుల్లో యుద్ధం

బారనోవిచిని జర్మనులు వదిలిపెట్టారు

రస్తావెంట తోసుకురావటానికి శత్రుయత్నం

బెర్లిన్, జులై 8: మధ్యరంగంలో అత్యధిక సంఖ్యాకంగా వస్తూన్న శత్రుసేనలను మనసేనలు బాగా ప్రతిఘటిస్తున్నయి. బారనోవిచి శిథిల నిర్మాణాలను శత్రువులకు వదలివచ్చేశాం. విల్నాపై శత్రువుధృతం మేర మీరుతోంది. పట్నం ఆగ్నేయాన తీవ్రపోరాటం జరుగుతోంది. అని జర్మను అధికారప్రకటన (మిన్‌స్కు నుంచి బ్రెస్ట్‌లిట్ మిన్‌స్కువరకు పోయే రైల్వేలైనుపై బారనోవిచి ముఖ్యమైన కేంద్రం.

కాస్పేతియన్ శ్రేణులద్దా లోవ్ తూర్పున రష్యనులు పెద్ద దండయాత్ర ప్రారంభించారని జర్మన్ వార్తాసంఘం చెబుతోంది. మన్కో అధికార ప్రకటన ఈవిధంగావుంది. విల్నావీధుల్లో యుద్ధం జరుగుతోంది. పెట్రోజావాస్కు పశ్చిమాన 50 గ్రామాలు మనవశమైనయి. బారనోవిచీ మండలంలో 11 రైల్వేస్టేషన్ల సమీపంగా 500 గ్రామాలనుపట్టుకొన్నాం. విల్నానుంచి ద్విన్‌స్కు పోయే రైలుమార్గాన్ని ఛేదించాం. బారనోవిచి వుత్తరాన ల్యూబ్చా, గొరొడిస్చెలను పట్టుకొని 150 జనావాసాలను చేజిక్కించుకొన్నాం. మిన్‌స్కు తూర్పున మన వలలోపడిన శత్రుసంహారం పూర్తి అవుతోంది. యుద్ధరంగంలో 28 వేల శత్రువులు మరణించారు. 15102 మంది ఖైదీలుగా పట్టుపడ్డారు. పిన్‌స్కు తూర్పున చాలా ప్రదేశాలు మనవశమైనయి"

కాస్పేతియన్ శ్రేణుల ప్రాంతం రష్యను విజృంభణలో 5 రైఫిల్ దళాలు ఒక టాంకుదళం వున్నాయని జర్మను వార్తాసంఘం చెబుతోంది.

రాయిటర్సు ప్రత్యేకవిలేఖరి ఇల్లా వ్రాస్తున్నాడు: విల్నా 20 మైళ్ల దూరంలో రెండు రైల్వేజంక్షన్ల మధ్య యుద్ధం జరుగుతోంది. జర్మన్లు తీవ్రంగా ఎదిరిస్తున్నారు. విల్నారస్తాపై శత్రులఖ్యాలపై రష్యను బాంబులు కురిపిస్తున్నారు. బరనోవిచిలో పొగలుమైకి వస్తున్నయి. మిన్‌స్కుబంధం వద్ద శత్రువులకు తిండి తిప్పలూ లేవు.

బరనోవిచి కాగ్రడన్ మధ్య రస్తా మిన్‌స్కు తూర్పున ఛేదింపబడింది. చక్రబంధంలో పడ్డ 1000 జర్మన్లు తప్పించుకొనజూచి హతులయ్యారు. ఇంతవరకు 14 గురు సేనాన్లు పట్టుబడ్డారు.

'హిం. మహాసభ విశాలమైనజాతీయసంస్థ'

కాంగ్రెస్‌కు మహమ్మదీయులయెడ పక్షపాతం ఎక్కువట

ఢిల్లీలో పత్రికాప్రతినిధుల గోష్ఠిలో సావర్కర్‌గారి ప్రకటన

ఢిల్లీ, జులై 8: హిందూ మహాసభ వర్కింగ్ కమిటీ సమావేశము నేడు ఢిల్లీలో జరుగుచున్నది. ఈ సమావేశమునకు వి. డి. సవర్కరుగారు అధ్యక్షత వహించుటకు ఢిల్లీ విచ్చేసిరి. పత్రికా ప్రతినిధులతో సవర్కరుగారిట్లు చెప్పిరి:

హిందూమహాసభ కేవలము స్వసంఘాభిమానముగల సంస్థయని కొందరు వాదించుచున్నారు. కాని, ఇది కాంగ్రెసుకంటె ఎక్కువ విశాలమైన జాతీయసంస్థయని నేను వాదించుచున్నాను. నిజమాట్లాడితే, కాంగ్రెసుసంస్థకు సవ్యమైన జాతీయ భావం లేనేలేదు. కాంగ్రెసు సంస్థ హిందువులకు అన్యాయం చేస్తోంది. మహమ్మదీయుల విషయములో ఎక్కువ పక్షపాతమును చూపుచున్నది. పండిత గోవిందవల్లభ పంతుగారు సంయుక్తపరగణాల (కాంగ్రెసు మంత్రివర్గంలో) ప్రధానమంత్రిగా నుండినప్పుడు మహమ్మదీయులకే ఉద్యోగ పదవులు ఎక్కువగా యివ్వబడుచుండెను. మహమ్మదీయులు సమాజ చేసికొనే సమయంలో, ప్రక్కయిండ్లలోని హిందువులు దేవతార్చన చేసికొని జేగంటలను వాయించుట నిలిపివేయవలెననికూడా వల్లభపంతుగారు నిషేధించి యుండిరి.

కేంద్రప్రభుత్వమును జిన్నాగారు తమ యిష్టానుసారంగ ఏర్పాటు చేయవచ్చునని మనము ఒప్పుకొనడం జాతీయాభ్యుదయభావముకాదు.

మాటవరుసకు, పాకిస్తాను ఏర్పాటు అగుటకు మనము అంగీకరించినయెడల, మహమ్మదీయులు అంతటితో ఊరుకొనరు. యింకా వరములకోరుతూనే ఉంటారు. భారతదేశపు తూర్పు సరిహద్దులు, పడమటి సరిహద్దులు వారి వశమందే ఉంటాయి. పాకిస్తానుకు యేవో కొన్ని చీలికభూభాగములు ఇంకా చేరవలసినవి ఉన్నవని అంటూనే ఉంటారు. హిందువులమీద వారే పెద్దరికం వహించి యేవో కొన్ని ఉత్తరువులను జారీ చేస్తూ వుంటారు. కాశ్మీరసంస్థానంలో అత్యధిక సంఖ్యాకులు మహమ్మదీయులే గనుక, ఆ సంస్థానమునకు హిందూప్రభువు ఉండకూడదన్నారు. కాని నైజాం సంస్థానంలో అత్యధికసంఖ్యాకులు హిందువులైనప్పటికి ప్రభువు మహమ్మదీయుడు కనుక నైజాం రాష్ట్రంలో ఉర్దూభాషయే సర్కారు భాషగా ఉండవలెనన్నారు. నైజాంరాష్ట్రమునకు ఓడరేవు లేదు. గనుక, మచిలీపట్నమును నైజాముకు ఇవ్వవలసినదని నైజాము అడుగుచున్నాడు.

దేశంలోని రాజకీయనాయకులందరు జిన్నాగారిని కలిసికొని మాట్లాడిరి. కాని నేను ఒక్కణ్ణి మాత్రమే ఆయనవద్దకు పోలేదని తరుచు జనులు అనుచున్నారు.

2 వ పేజీ చూడుడు

ప్రధానరైల్వేస్టేషనుల మధ్య ఇకవిమాన రేడియోద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు

రైళ్లను ఎక్కువ వేగంతో నడపడానికి ఆలోచన

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, జులై 8:— రైల్వే అధికారులు ఇండియాలో రైళ్లను ఇప్పటికంటె ఎక్కువవేగంగా నడిపించడానికీ, టెలిగ్రాఫ్, టెలిఫోన్ సౌకర్యాలను పెంపొందేయడానికి నిర్ణయించుకున్నారు. ప్రస్తుతం టెలిఫోనులు పరిమితంగా పనిచేస్తున్నవి. ప్రధాన కార్యాలయానికీ, ప్రాంతీయ కార్యాలయాలకూ, ఇతర ప్రధానరైల్వేస్టేషన్లకూ మధ్య నేరుగా టెలిఫోనులో సంప్రతించడానికి ప్రత్యేక సౌకర్యం ఏర్పాటు చేయబడుతుంది. పోస్టల్ టెలిగ్రాఫుశాఖలతో ప్రమేయంలేకుండా రైల్వేఅధికారులు టెలిఫోనుద్వారా సంభాషణలు జరుపుకోవచ్చు. టెలిగ్రాఫు సౌకర్యాన్ని అభివృద్ధి చేయడానికి కూడా ఆలోచన జరుగుతున్నది. భారతదేశంలోని ముఖ్యమైన రైల్వేస్టేషన్ల మధ్య, కంట్రోల్ స్టేషన్లమధ్య రేడియో ద్వారా ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుకోడానికి కూడా ఒక స్కీము ఆచరణలో పెట్టబడింది. భూతల మార్గాలకు ప్రమాదం సంభవించి నిలచిపోయినప్పుడు ఈ రేడియో పద్ధతి ఉపయోగపడుకుంది.

రైలుఇంజన్ల ఉత్పత్తి

తాతానగర్‌లో 'బ్రాడ్‌గేజ్' రైళ్ల ఇంజన్లను ఉత్పత్తి చేయడానికై వేసుకున్న పథకం పూర్తిఅయింది. తాతానగర్‌లోవున్న రైల్వే కర్మాగారాలను తాతా కంపెనీకి ఇచ్చివేయాలని జరిగిన ప్రతిపాదనవిషయమై త్వరలో ఒక నిర్ణయం

రోసిగ్నానో మిత్రసేనలవశం

భారతీయసైన్యం టైబరునదీ ప్రాంతంలో పోరాడుచున్నది

రోం, జులై 8: ఇటలీలో పశ్చిమ కోస్తా ప్రాంతంలో అమెరికను పంచమ సైన్యం (1) రోసిగ్నానో, (2) కాస్టెల్లినా అను రెండు పట్టణములను ఆక్రమించెను.

పొర్టెబోస్సీకి దక్షిణంగా ఇప్పుడు అమెరికనుసేన చేరియున్నది. (3) కాలిడినాక్ డెల్సా అను పట్టణంకూడా అమెరికనుసేన వశమైనది. ఈ పట్టణములన్నింటిలోను ఉభయసేనలకు సంకులసమరం దారుణంగా జరిగింది. ఉభయపక్షములందును చాలా జననష్టము కలిగినది. యీ అమెరికనుసేన లెగ్‌హారన్ వైపుకు పురోగమించుచున్నది. వారం రోజులు జరిగిన యుద్ధం మూలంగా మిత్రసేనలు వాల్టెరా నుండి కాలీడివాక్ డెల్సావరకు పోగల్గెను. జర్మనులు ఇచటకు కొత్త సేనలను తీసికొనివచ్చారు జర్మనుల వైనికబలం ఇప్పుడిచట సవ్యమైన ప్రమాణంలో నున్నది.

బ్రిటిష్ అష్టమసైన్యం ఆడ్రియాటిక్ ప్రాంతంలో జర్మనుదాడులను ఎదిరించి స్థితియను దాడులను జరిపెను. టైబరునది ఎగువ ప్రాంతంలో బ్రిటిష్ అష్టమసైన్యంతాలూకు భారతీయపటాలములు పోరాడుచున్నవి.

వ్యాపారనౌకానదుపాయం

న్యూఢిల్లీ, జులై 8: యుద్ధానంతరము భారతదేశములో వ్యాపారనౌకా నదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నది. అధికారులు ఒక స్కీమును తయారు చేస్తున్నారు. సాధ్యమైనన్ని భారతీయ కంపెనీలు ఇందుకు పూనుకోవాలనీ, సత్వర విధానం వుండరాదనీ ప్రభుత్వంవారి ఉద్దేశమైనట్లు తెలుస్తున్నది. స్వ. వి.

అంబకైదుకు ఎగువనుపోరాడుచున్నవి. మాంటోను సోసాంద్రులలో యీసేన యిప్పుడున్నది. 6 మైళ్ల దూరంలోవున్న కార్పినీ అనే గ్రామాన్ని చేరుటకు యత్నించుచున్నది.

మాంటోను కార్పినీ రస్తాకు అడ్డంగా భారతీయ పటాలములు దాటిపోయినవి

అడ్రియాటిక్కు సముద్రతీర ప్రాంతంలో ఆసియోనుండి వాయవ్యంగా మిత్రసేన ముందుకు పోవుచున్నది. అడ్రియాటిక్కు కోస్తామీదనున్న అంకోనాలేవుకు జర్మనులు మొండితనంగా పోరాడి రక్షించుచున్నారు.

నైవిమానదాడి

చైనా యుద్ధవార్షిక దినంనాడు

వాషింగటను, జులై 8: జపాన్ నడిగడ్డపైనే అమెరికన్ "సూపర్" విమానాలు తిరిగి శుక్రవారంనాడు దాడి జరిపినవి. మిత్రవిమానదాడులకు గురిఅయిన స్థానాలు (1) సజేపో (2) టూబాబో (3) యవాటా ఇవన్నీ క్యూషూదీవికి చెందినవి. యవాటాపై ఇటీవలే జూన్ 15 వ తేదీన మిత్రవిమానదాడి జరిగినవిషయం పాఠకులకు జ్ఞాపకం వుండవచ్చు. చైనాయుద్ధసప్తమ వార్షికంనాడు జపాన్ నడిగడ్డపై అగ్నివర్షం కురవడం విశేషం. అమెరికన్ విమానాలన్ని సురక్షితంగా తమ ఆశ్రయాలకు తిరిగివచ్చినవి.

లండను, జులై 7: జర్మనీలో హిట్లరు వ్రాసిన మీన్‌కెంఫ్ నిషేధింపబడినదని అమెరికన్ వార్త ఒకటి చెబుతోంది ఆ పుస్తకం కొనేవాణ్ణి చూసే ఖైదులో తోస్తున్నారట. కార్మికులంతా 'క్యాపిటల్' చదువుతున్నారని ఒక రష్యన్ చెప్పాడు.

హోమ్యోపతిక్
మందులు
భారత్ హోమ్యోఫార్మశీ
పోస్టుబాక్సు - 88. లక్నో.

ఆంధ్రజిల్లాలకు ఏజంటు:
Dr. E. Ramagopala Rao,
సిటీ హోమియోస్టోర్సు,
గుడివాడ (కృష్ణాజిల్లా)

వెల్లింగ్టన్
నేడు మ॥ 3-30, సా॥ 6-30 రా॥ 9-30
గరుడ గర్వ భంగము

ప్రకటన

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, 1945 సంవత్సరము నుండి బందరు ఆంధ్రజాతీయ కళాశాల భవనములో హిందీభాషాప్రవీణ (ఆంధ్రయూనివర్సిటీ) తరగతులు ఏర్పరుపదలంచితిమిగాన, ప్రస్తుతం హిందీభాషా ప్రవీణ ప్రవేశపరీక్షకు చదువదలచిన విద్యార్థులందరు వెంటనే చేరగలందులకు కోరుచున్నాము. ఉచితముగా విద్యనేర్పబడును. 5-7-1944 నుండి ప్రవేశపరీక్షకు విద్యార్థులను తయారు చేయుటకు ప్రారంభించితిమి.

కో॥ మాధవరావు,
హెడ్ మాస్టరు, ఆంధ్రజాతీయకళాశాల.

నోటీసు

మద్రాసు స్మాల్ కాజు కోర్టులో 1944 సం॥రపు దావా నెం. 849.
ప్లెయింటిఫులు:-ది ఫైర్‌వుడ్ అండ్ జనరల్ మార్కెటింగ్ సర్వీస్, లిమిటెడ్.
vs.
డిఫెండెంటు:-ఎ. గోవిందరాజులునాయుడు. ది ఫెండెంటురు,
వీరిమీద రు 272—11—2లును ఖర్చులును రాబట్టుటకుగాను ప్లెయింటిఫులు దావా దాఖలు చేసినారనియు ఆ దావా గౌ॥ రెండవ జడ్జిగారి సమక్షమున విచారణకు ది 19-7-44 ఉ॥ 11 గం॥లకు వాయిదా వేయబడియున్నదనియు తెలిసికొనవలెను. పైన తెల్పినదినమున మీరు కోర్టులో హాజరుకానిచో దావా మీపరోక్షమున నిర్ణయించబడును.

రావు, రెడ్డి,
ప్లెయింటిఫుల అడ్వకేట్లు.

బోదవ్యాధికి

ఇంతవరకు సరియైన కుదిరిక లేనందున రోగులు నిరాశలై యున్నారు. తత్త్వమును బాగుచేసి, కరుర్చు నొక నూతనవైద్యముచే ఈవ్యాధిని పూర్తిగా కుదుర్చగలుగుచున్నాము. ఇంతవరకు 5 సం॥లలోపు కేసులువాపు మిగులకుండ కుదుర్చబడినవి.

ఖండవల్లి రాజారావు,
శ్రీ రమణవైద్యాలయము,
వేణుగోపాలస్వామిపేట, నిడదవోలు.

పి జి స్

పుగాకు బారను పొయ్యిలువాటి విడి సామానులు చాలా సరసమైనధరలకు మార్కెట్ కొరకును. పరుకు మిక్కిలి లాభముగా యుండును. కావలసిన వారు వెంటనే మాకు ఆర్డర్లు యిప్పించుచలసినదిగా కోరుచున్నాము. వివరములకు యీ దిగువ అడ్రెసుకు వ్రాయవలయును.

మాన్యుఫాక్చరర్లు:
పి. గోవిందరాజు అండు సన్సు,
ఇంజనీర్సు,
గుంటూరు (S. I.)

జిన్ అండ్ ఆయిల్ ఫ్యాక్టరీ

అర్జీకిచ్చుట ప్రకటన

దిగుంటూరు మర్చంట్సు జిన్ అండ్ రైసు ఫ్యాక్టరీ లిమిటెడ్ కంపెనీవారి తాలూకు పరిక్రింగు అర్జీదారులవున్న ఫ్యాక్టరీని అనగా యింజన్ 1, బాయిలరు 1, ప్రత్తి రాటనములు 10, పేరుళనగ రికార్టు కేటర్లు 3, ఆయిల్ యెక్సుపెల్లర్లు 2, ఫిల్టరు 1, యితర యావత్తు మెషినరీయు న్నూ కాటాలు రాళ్లు వగయిరా విడి సామానులు న్నూ ఓల్డింగులు ఖాళీస్థలమున్నూ ది 1-9-44 తేదీ లగాయితు రెండు సంవత్సరములకు అద్దెకు యివ్వబడును. ది 15-7-44 తేదీ సాయంత్రం 3 ఘంటల లగాయితు గుంటూరులో మా ఆఫీసుయందు బహిరంగముగా పాట పాడించబడును. సరుకు కావలసినవారు వచ్చి పాటపెట్టుకొనవలయును. పాట కాలమందు పాట షరతులు తెలుపబడును. ఫ్యాక్టరీని చూడదలచినవారు యెప్పుడైనను వచ్చి చూచుకొనవచ్చును.

రా॥ బు॥ తెల్లాకుల జాలయ్య,
మేనేజింగు డైరక్టరు, గుంటూరు, 6-7-44.

అక్రమ డిటెన్షనుకు నష్టపరిహారము

సింధుప్రభుత్వమునకు ఛీఫ్‌కోర్టు ఉత్తరువు

కరాచీ, జూలై 6:— ఆగస్టు అల్లరుల సమయమున అక్రమముగా చెరసాలలో మూడునెలలు డిటెయిను చేసినందుకు కరాచి అడ్వొకేటు, కాంగ్రెసు వాదియగు శాంతదాసు ఇదరామల్ గారికి సింధు ప్రభుత్వమువారు ఒక వేయిరూపాయిలు నష్టపరిహార మొసంగవలెనని నేడు సింధు ఛీఫ్ కోర్టు న్యాయమూర్తి హతిమ్ తయాబ్జీగారు ఉత్తరువు గావించిరి.

శాంతదాసుగారిని ఆగస్టు 19 తేదీన అరెస్టుచేసి, దే. ర. చట్టం 129 రూలునకు సాంచి డిటెయినుచేసిరి. 15 రోజుల గడువు పూర్తికాగానే తన్ను విడుదల చేయవలసినదని శాంతదాసుగారు దే. ర. చట్టము, 129 రూలు (1) షరతు 2 వ సబ్‌సెక్షనుక్రింద దరఖాస్తు పెట్టెను. కాని చెరసాల అధికారులు ఆయనను సెప్టెంబరు 5 తేదీవరకు డిటెన్షనులో నుంచిరి. ఆనాడు ఆయనను యింకా కొంతకాలము డిటెయిను చేయుటకై గవర్నమెంటు ప్రభుత్వమువారు క్రొత్త ఉత్తరువు జారీచేసిరి. 1943 సం॥ మే 28 తేదీన ఆతని విడుదలచేసిరి.

సెప్టెంబరు 2 తేదీనుండి 5 తేదీవరకు తన్ను డిటెయిను చేయుట అక్రమమని శాంతదాసు వాదించి, 2 వేల రూపాయలు నష్టపరిహారము, కోరెను. ప్రభుత్వమువారు ఈ క్రింది విధముగా వాదించిరి. "వాదిని యింకా కొంతకాలము డిటెన్షనులో నుంచవలెనా లేక విడుదల చేయవలెనా యను విషయమునుప్రభుత్వమువారు క్రమం తప్పకుండ విచారించిరి. కాని హోం డిపార్టుమెంటులోను, జిల్లా మేజిస్ట్రేటు కార్యాలయములోను పని తొందరవల్ల సకాలములో ఉత్తరువులు జారీచేయ వీలులేక పోయెను".

శాంతదాసుగారి వాదమును కోర్టువారు అంగీకరించి, ప్రభుత్వమువారు నష్టపరిహారంగా వేయి రూపాయలు, ఖర్చులు యిచ్చుకొనవలెనని నిర్ణయించిరి.

ఆహారధాన్యముల దిగుమతి

సర్ జే. పి. శ్రీవాస్తవగారి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 7: ఇండియాప్రభుత్వ ఆహారశాఖసభ్యుడగు గౌ॥ సర్ జ్వాలాప్రసాద్ శ్రీవాస్తవగారు ఈక్రింది ప్రకటన గావించియున్నారు:—

ఆహారధాన్యముల దిగుమతికి సంబంధించిన సమస్యకు పత్రికలు ప్రాముఖ్యమొసంగినందు కెంతయు సంతసించుచున్నాను ఇందువిషయమై భారతప్రభుత్వమువారికిని యితరపక్షములవారికిని యెట్టి అభిప్రాయ భేదమూలేదు. బ్రిటిష్ ప్రభుత్వమువారికి మేము నిరంతరముగా, గట్టిగా చెప్పుచుండిన దానిని సర్ పురుషోత్తమదాసు ఠాకూరుదాసు మున్నగువారు తమ విజ్ఞప్తిలో చక్కగా వివరించిరి. ఐనను, పత్రికలుగావించిన వ్యాఖ్యానములను చదివిన మీదట ఒకటి రెండు విషయములను స్పష్టీకరించుటవరకు మని తలచుచున్నాను. మొదటిది. ప్రస్తుతం దిగుమతియగుచున్న 4 లక్షల టన్నులు గరిష్ట ప్రమాణమని గాని, అదికరిష్టప్రమాణమైనచో మాకు సంతృప్తి కలదని గాని నా ప్రకటనలలో యెచ్చటను నేను సూచించియుండలేదు. ఇందువిషయమై ప్రభుత్వమువారు గావించి యుండిన ప్రకటన గోధుమపంట సంవత్సర ద్వితీయ పాదములో నావలపైరవాణాచేయు నిశ్చయించిన ధాన్యమునకు సంబంధించియున్నదనుట స్పష్టము. గోధుమపంట సంవత్సర తృతీయ, చతుర్థ పాదములలో అనగా 1944 సం॥ అక్టోబరు, నవంబరు డిసెంబరు మాసములలోను, 1945 సం॥ మొదటి మూడు మాసములలోను రవాణా చేయవలసిన ధాన్యము విషయమై బ్రిటిషు ప్రభుత్వమువారితో సమాలోచనలు జరుగునని నేనూహ స్పష్టముగా తెలిసికొనవలెను.

రెండవది, ధాన్యరవాణా విషయమై అధికారసిద్ధాంత పెలువడిన ప్రకటనపై వ్యాఖ్యానము చేసినప్పుడు ధాన్యం సాకు పరిస్థితికి ఆందోళన జెందుచున్న వారిని ప్రోత్సహింపదలచితిని. దిగుమతు లుండవని భావించి, ధాన్యసేకరణకు అడ్డుతగులు వారికిని, గరలు పెంచగోరువారికిని సలహాగా ఒక్కమాట చెప్పదలచితిని. నేనిట్లు చెప్పినందులకు ప్రజలు హర్షించెదరని తలపడచున్నాను.

ఇందు విషయమై ఇండియా ప్రభుత్వమువారు ఆత్మసంతృప్తి జెంది యుండలేదు. ముందు మాకు ఆత్మసంతృప్తి జెందియుండుట. మనకు కావలసిన ధాన్యము పంపబడలేదని సర్వశక్తుల వత్తిడి చేయుచుండెదము. తా మెంత గొప్ప కష్టములు నెదుర్కొన వలసియుండినను మా విజ్ఞాపనలను మన్నించి బ్రిటిషువారు సాధ్యమైనంత ధాన్యం రవాణాచేయు యేర్పాట్లుచేసిరి. ఈవిషయమునకు మనము అంగీకరింపకలసియున్నది.

అంతటితో ఆను ఉద్దేశ్యము మాకు లేదని యిందు మూలకముగా పరియొక సారి చెప్పుచున్నాను. మా ప్రయత్నములను మేము సడలింపము. భారతదేశమునకు కావలసిన ఆహార పదార్థములను తెప్పించుటకు నేను కృతనిశ్చయుడనై యున్నాను.

పలమనేరి తాలూకా లంచపు కేసు

ఆఫీసులో ముద్దాయిల విడుదల

చిత్తూరు, జూలై 8:—1944 సంవత్సరం జనవరి 3, వ తేదీరాత్రి పత్తికొండ రోడ్డులో చిత్తూరు పోలీసు వారి చేనేర్పాటు చేయబడిన ట్రాపులో పలమనేరి తాలూకా ఆఫీసుకు చేరిన జనానులు మహమ్మద్ సాపీ, పాన్నస్వామి, మరియొక మలవాడున్ను కలిసి సదరు ట్రాపులో పంపబడిన వారివద్దనుంచి 5 రూపాయల లంచము తీసినారనే నేరము క్రింద పైమనుష్యులున్ను అరెస్టుచేయబడి చిత్తూరు రెవిన్యూ డివిజనల్ ఆఫీసరుగారి యెదుట విచారింపబడి 3 నెలలు కఠినశిక్ష విధింపబడెను.

వారిలో మలవాడు మాత్రము అపీలు చేయలేదు. మిగిలిన ఇద్దరు సాపీ, పాన్నస్వామిన్ని సెషన్సుజడ్జిగారి కోర్టులో అపీల్ దాఖల్ చేసిరి.

వీర్లను నిన్నటిదినము సెషన్సు జడ్జి న్యూసామ్, ఐ. సి. ఎస్. గారు విచారించి విడుదలచేయుచు నీ దినము తీర్పుచెప్పిరి. తీర్పులో జడ్జిగారు రివిధముగా సూచించిరి.

మహమ్మద్ సాపీని 161 సెక్షన్ క్రింద శిక్షించుటకు బదులు 384 సెక్షనుక్రింద మాజిస్ట్రేటు శిక్షించుటలో న్యాయము కనుబడలేదనియు, సత్రడింతవరకే చాలా కాలము జైలులో నుండినందున 161 క్రింద కేసుజరుపునట్లు యుత్తరువు చేయుటలో నధిక ఫలితమున్ను యుండదనియు, పాన్నస్వామి అను వానిని పోలీసువారు సరిగా గుర్తించలేక పోయినందున సందేహాస్పదముగా నున్నదనిన్ని నిశ్చయించి యిద్దరిన్ని వదలి వేసిరి.

చిత్తూరు ధాన్యం కంట్రోలు తాసిల్దారు తరపున సెషన్సు కోర్టులో దాఖల్ చేయబడిన అపీలును మొన్నటిదినము జడ్జిగారు విని 10 తేదీనాటికి తీర్పు చెప్పనట్లు యుత్తరువు చేసియున్నారు.

మదనపల్లి కళాశాలలో చోరీ

మదనపల్లి, జూలై 8: జూన్ 30వ తేదీన మదనపల్లి కళాశాల కార్యాలయములో 4 వేల రూపాయల చోరీ జరిగిన సందర్భమున కళాశాల హెడ్‌మాస్టా నిన్న సాయంత్రం అరెస్టుకాబడెను. ఆతని బెయిలుపై రిమాండు నందుంచిరి. విచారణ జరుగుచున్నది. స్వ. వి.

పారెస్టుగార్డు హత్యకేసు

చిత్తూరు, జూలై 7: గత డిసెంబరు 31-వ తేదీన ఇద్దరు ఫారెస్టుగార్డులు హత్యచేసినారను నేరారోపణ చేయబడిన మదనపల్లి తాలూకావాసు లిరువురిని విచారించి సెషన్సుజడ్జీగారు, సాక్ష్యం ఏమిన్నీ లేదని, కేవలం ముద్దాముల వాఙ్మూలంమీద పోలీసువారు తెచ్చిన కేసు ఆధారపడివుందనీ, అంతమాత్రం నేరం ఋజువుచేయడానికి చాలదని అభిప్రాయపడుచూ కేసుకొట్టేసినారు.

మార్కాపురం వ్యాపారస్థుల సభ

6-వ తేదీ సాయంకాలము మార్కాపురం రెవిన్యూడివిజనల్ ఆఫీసరుగారి, ఆఫీసుఆవరణలో ఈపురపాలకవ్యాపారస్థులు సమావేశమయిరి. అందు దత్తమండల ఆగ్రికాభివృద్ధి కార్యదర్శి శ్రీ బి. జోగప్పగారు సమితి ఆశయములపట్ల కరుకరపర్చిరి. తదుపరి స్థానిక పలకల పరిశ్రమల యజమానులు పరిశ్రమలకు వలయు ఇనుము, ఉక్కుసామానుల ధరలు కంట్రోలు చేయవలయుననియు బూరగ, పెద్దరూను, పొలకి మొక్కలు సమీపమునకున్ను నల్లమలఅడవిలో జెంచవలయుననియు, బుకింగునిరోధములచే ఎనుమతి దొరుకుతుచు, తగ్గినందున చాల అసౌకర్యములు లోనైరనియు కానతగుతుచు బుకింగ్ సౌకర్యములు చేయవలయుననియు, ముడిపలకల ఎనుమతి పూర్తిగా నిరోధించవలయుననియు, ఈయంశములపై ప్రభుత్వము శ్రద్ధవహించిన పరిశ్రమాభివృద్ధి గాంచగలదని చెప్పుకొనిరి.

ఈసందర్భమున పలకల వ్యాపారస్థులు పలక, పలకబలపములయొక్క సహకార సంఘము నొక్కదానిని నెలకొల్పుటకొప్పుకొనిరి.

స్థానిక డిప్యూటికలెక్టరు యస్. వెంకటాచలనాయుడుగారు, కర్నూలు సహకారసంఘ డిప్యూటి రిజిస్ట్రారుగారు ఈ సమావేశమున హాజరయిరి.

మాచకండ్ స్కీము

ఒరిస్సా ప్రభుత్వ వైఖరి

(స్వకీయలేఖిని)

బరంపురం, జూలై 5: ఇచ్చట ఖల్లికోట కాలేజీలో క్రింది క్లాసులలో తెలుగు సెక్షన్లు తీసివేయడంవల్ల ఆచుట్టుప్రక్కల ఉన్న తెలుగుపిల్లలు దూరంగా ఉన్న సిటీ హైస్కూలుకు రావడం కష్టం గనక, అక్కడి తెలుగుపిల్లల సౌకర్యం నిమిత్తం మునిసిపల్ బోరర్సు ఎలిమెంటరీస్కూలును మిడిల్‌స్కూలుగా మార్చడానికి, మునిసిపల్ కౌన్సిలు గత మీటింగులో తీర్మానించింది. దీనికి కావలసిన చర్య వెంటనే తీసుకోవలసిందని చెయిర్మనును కమీషనరును కోరడమైనది.

దక్షిణ ఒరిస్సా కాలేజి

దక్షిణ ఒరిస్సా కాలేజీలలో బయాలజీ యింతవరకు చెప్పడంలేదు. కాబట్టి, బయాలజీలో ప్యాసయితేనేగాని ఒరిస్సా మెడికల్ కాలేజీలో ప్రవేశం యివ్వమనడం అన్యాయమని యీ విషయమైనగవర్నమెంటు యూనివర్సిటీవారు యీనిబంధనను దక్షిణ ఒరిస్సా కాలేజీ విద్యార్థులకు చెందకుండా చేయవలసిందని, చేసిన ఆందోళన ఫలప్రాయమైంది. ఈనాడు వచ్చిన గవర్నమెంటు ప్రెస్‌నోటు ప్రకారం ఆంధ్ర, పాట్నా యూనివర్సిటీలలో ఉన్నమాదిరిగానే, యిక్కడకూడా ఫ్రీ రిజిస్ట్రేషన్ కోర్సు పెట్టి, బయాలజీ నేర్పుటకు ఏర్పాట్లు జరుగుతూన్నట్టు తెలుస్తుంది.

ఉద్యోగుల కరువుబత్తెం

బరంపురం మ్యునిసిపల్ ఉద్యోగుల కరువుబత్తెం ఎక్కువ చేయబడింది. ఇది వరకు యీ కరువుబత్తెంవల్ల మ్యునిసిపాలిటీ మొత్తం సంవత్సరానికి రు 28,000 ఖర్చుపెట్టుకుంటుండేది. ఇప్పుడు రు 40,000 ల ఖర్చుపెట్టవలసి ఉంటుంది. ఒరిస్సా ప్రభుత్వం యీ ఖర్చులో యీసంవత్సరం రు 16,000 భరించడానికి కంగీకరించింది

మాచకండ్ స్కీము

డుడుమా (మాచకండ్) హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమునుగూర్చి ఒరిస్సా ప్రభుత్వం నిన్ననే ఒక ప్రకటనచేసింది. జయపూరు మహారాజువారు యీస్కీము సందర్భంలో మదరాసు గవర్నమెంటుతో తా నొడంబడికకు వచ్చునని ఒరిస్సాప్రభుత్వానికి తెలియపరిచారని, యీ విధంగా ఒరిస్సా ప్రభుత్వానికి తెలియకుండా జయపూరు మహారాజాగారు మరొక రాష్ట్రీయ ప్రభుత్వంతో ఒడంబడికకు రావడం, శాస్త్రసమ్మతం అవునా కాదా అన్న విషయం తేమాలోచిస్తున్నామని, ప్రభుత్వ ప్రకటన.

సావర్కరు ప్రకటన

1-వ పేజీ తరువాయి

స్నేహభావంతో జిన్నాగారి వద్దకు వెళ్లినప్పటికీ ఏదో రాజకీయ అంతరార్థము జిన్నాగారు కల్పిస్తారు. అందువల్ల జిన్నాగారినే నా వద్దకు వచ్చి మాట్లాడవలసినదిగా కోరినాను. కాని, ఆయన రాలేదు. గాంధి మహాత్ముడున్నూ, జిన్నాగారున్నూ, 40 కోట్లు భారతీయులున్నూ ఏకమై అడిగినప్పటికీ, బ్రిటిషువారు ఇండియా విడిచిపోరు. భారతజాతి ఒక్కటిగా ఏకమైనందుకు సంతోషిస్తున్నామని అంటారు. కాని, భారతదేశం అరక్షిత రాజ్యం గనుక, అటువంటి రాజ్యమును 10 సం॥ల వరకు విడిచిపోజాలమని అంటారు. ఈలోగా భారతీయులను స్వదేశరక్షణకు సమర్థులనుగా, తర్ఫీదుకు చేస్తామని అంటారు. "ఇస్తే అంతా యివ్వాలి. లేకపోతే, ఏమీ అక్కరలేదు." అనే ధోరణి మంచిదికాదు. ఎందువల్లనగా, ఏమీ లేకపోవడమే ఆఖరుకు సంభవిస్తుంది. కనుక, ఉన్నంతవరకు లభించినంతవరకు తీసికొని వినియోగించుకోవాలి. సింధు రాష్ట్రములో హిందూముస్లిం లేకపోతే, ఆ రాష్ట్రంలోని హిందువులకు చాలా అన్యాయం జరగగలదు.

జయపూరు ప్రభుత్వము జారీ చేసిన కొన్ని ఉత్తరువులను అధిక్షేపించుచు, యమునానదీతీర మున 52 దినముల నుండియు రామచంద్రశర్మగారు ఉపవాసము చేయుచున్నారు. శర్మగారు తమ ఉపవాసమును విరమించవలసినదిగా నేను వారికి విజ్ఞాపించి ఒప్పించెదను. నేడుదయం వారితో మాట్లాడితిని. కాని, వారు ఉపవాసమును విరమించజాలకున్నారు. కనుక నేను ఆ విషయంలో వారిని ఒత్తిడి చేయదలంచుకోలేదు.

శర్మగారిస్థితి ప్రమాదకరం

శర్మగారి దేహస్థితి ప్రమాదకరంగా ఉంది. 50 పౌనుల తూకం తగ్గింది. జయపూరు సంస్థాన హిందువుల కష్టములను తొలగించుటకై నేను పూనుకొనెదనని శర్మగారితో చెప్పితిని. ఉర్దూ ప్రతి కూలోద్యమ విషయంలో పని చేస్తానన్నాను. కాని వారు ఉపవాసం విరమించజాలమన్నారు.

స్వాతంత్ర్య దినసంచిక ప్రచురణము

'హిందూ సమాచారు' పత్రికా సంపాదకులకు శిక్ష

నవాబ్‌షా, జూలై 8: 'స్వాతంత్ర్య దిన సంచికను ప్రచురించినందులకు నవాబ్‌షా స్పెషల్ మేజిస్ట్రేటు నేడు 'హిందూ సమాచారు' సంపాదకులలో నొకరగు తిలోక్‌చంద్ గోపాల్‌దాసుగారికి నాల్లు నెలలు కఠిన కారాగారశిక్ష, మరియొకరగు కిషిరుసుర్ నానీగారికి మూడుమాసముల కఠినకారాగారశిక్ష విధించెను.

పత్రికా రచయితల ధర్మములు

సంపాదకుల సభవారు తయారు చేయవలెను సలహా

కరాచీ, జూలయి 8: 'అ. భా. పత్రికా సంపాదకుల సభవారు పత్రికారచయితల కందరికి వర్తించునట్టియు, అందరు తప్పక అనుసరింపవలసినట్టియు ధర్మములను నిర్వచింపవలెను. సభవారు తయారుచేయు నియమ నిబంధనావళిని పత్రికా రచయిత సంఘములన్నియు అనుసరింపవలెను.' అని కోరు తీర్మానము లేపిచ్చుట ప్రారంభమును ప్రదర్శించిన పత్రికా రచయితల సభలో చర్చకు రానున్నది.

సభలో చర్చకు రానున్న మరియొక ముఖ్యతీర్మానము లక్నో సేవనల్ హెరల్డు పత్రికను మరల ప్రచురింప ఇండియా ప్రభుత్వమువారు అనుమతి నిరాకరించినందులకు సభవారి ఆగ్రహమును వెలిబుచ్చుచున్నది. (అ. ప్రె.)

అల్లాబక్షు హత్య సందర్భాన అరెసులు

కరాచీ, జూలై 8: సింధు మాజీప్రధాని కీ॥ శే॥ అల్లాబక్షు హత్యసందర్భమున సరిహద్దు జిల్లాయందలి తూబ్రగ్రామంలో ఒక కసాయివాడు, అతనిభార్య అరెస్టుకాబడిరని తెలియుచున్నది. (యు. ప్రె)

కస్తూరీబాయ్‌గాంధి స్మారకనిధికి విరాళము

పాట్నా, జూలై 8: బీహారు ప్రభుత్వం వారి వాణిజ్య సలహాదారు శ్రీ గురుశరణలాల్ గారు బీహారు కస్తూరీబాయ్ స్మారక నిధికి 10 వేల రూపాయిలు విరాళ మొసంగియున్నారు. బెంగాలు కస్తూరీబాయ్ స్మారకనిధికి వారిదివరకే 25 వేల రూపాయిల విరాళ మిచ్చియుండిరి. యు. ప్రె.

సింధుమంత్రివర్గం రాజీనామా నివ్వాలి

రాష్ట్రమస్లిం లీగు తాఖీదు

కరాచి, జూలై 7:- సింధు రాష్ట్రీయ మస్లిం లీగు ఇవాళ సమావేశమై ఇప్పుడున్న మంత్రివర్గం రాజీనామా నివ్వాలని తీర్మానించింది. ప్రధాని హిదయతుల్లా గూడా హాజరైనాడు.

సింధురాష్ట్రీ ప్రజల అభ్యుదయానికి యెంతవరకు లీగుతోడ్పడగలదో చూడటానికే పదవులు స్వీకరించమని ఆజ్ఞాపించటం జరిగిందనీ, ఏడాదిపైన 9 మాసాలు గడచినా నిర్మాణాత్మకమైనది చెప్పదగినదేమీ యింతవరకూ యేమీ జరగలేదనీ మంత్రులు చేసిన అకృత్యాలెన్నో వున్నాయనీ, ఆపట్టిక తమవద్దనున్నదనిగూడా అతీర్మానం చెబుతోంది.

అపాయం!

జర్మనుల కర్తవ్యం: గోబెల్స్ ప్రకటన

లండన్, జూలై 8:—జర్మనీ శత్రువులు జర్మనులను, జర్మన్ జీవితవిధానాన్ని కుంపడు ప్రేళ్లతో పెళ్లగించవలెనని సన్నద్ధులైరి గనుక యుద్ధరంగంలోనూ, దేశంలోనూ జర్మనులు తమ ప్రాణాలకే ఉపద్రవం కలిగినట్లు భావించి సర్వం ఒడ్డి కృషిజేయవలెనని హెచ్చరిస్తూ డా॥ గోబెల్స్ నేడు ఒక ప్రసంగంలో తెలియజేసెనని జర్మన్ వార్తా సంస్థ ప్రకటిస్తున్నది.

"జర్మనీ ప్రమాదంలో పడింది. యూరప్ మీద శత్రువు దెబ్బతీస్తున్న ఈ సమయంలో, ప్రతి ఒక్కరు, జర్మన్ జాతి అంతా తమ సర్వస్వం ఒడ్డి ఈ ప్రమాదాన్ని ఎదుర్కోవలెను. ఈ పరీక్షాసమయంలో మనపై పడే దెబ్బను మనం కాచుకోలేకపోతే, మళ్లీ 10 లేక 15 ఏండ్లవరకు మనకు పునః విజృంభించే అవకాశం రాదు.

"బాంబులకు గురికాని ప్రాంతాలలో అధికంగా గల నిల్వలన్నిటినీ పోగుచేయవలెను. బాంబులు పడేప్రాంతాలలో ప్రతి ఒక్కరు తన అవసరములను కొన్నిటిని త్రుంచుకుని జీవనం గడపడానికి సిద్ధం కావలెను."

అస్తినష్టం: ప్రమాదాలు

దక్షిణ ఇంగ్లాండుపై రెక్కల బాంబులు పడి

లండను, జూలై 8: శనివారం సాయంకాలము జర్మను రెక్కల బాంబులు దక్షిణ ఇంగ్లాండు పైకి వచ్చి వాలినవి. ప్రమాదాలు, నష్టం సంభవించినవి.

పారిసుకు ఉత్తరంగా 30 మైళ్లలోని సెయింట్ ల్యూడిస్సె రెంటోకద్ద వున్న శత్రురెక్కల బాంబుల స్థావరముపై బ్రిటిషు విమానాలు 7 వ తేదీ రాత్రి పెద్దదాడి జరిపినవి. బెర్లిను పై కూడా మిత్రవిమాన దాడి జరిగింది. 88 మిత్రవిమానాలు నష్టపడినవి.

జర్మన్ కాన్వాయ్‌పై బ్రిటిష్ విమానదాడి

లండన్, జూలై 18; ఫ్రీయస్ దీవుల సమీపంలో జర్మన్ కాన్వాయ్‌దళంపై బ్రిటిష్‌విమానాలు దాడిజరిపి, మూడుశత్రు వ్యాపారనౌకలపై టార్పెడోలను ప్రయోగించినవి. రెండురక్షణనౌకలు (శత్రువులవి) దగ్ధమైపోయినవి. ఒకమిత్ర విమానం తిరిగిరాలేదు.

శత్రు నౌకల ముంపు

లండను, జూలై 8: బ్రిటిష్ సబ్మెరైనులు రెండు పెద్ద రవాణా నౌకలను, ఒక పెద్ద టాంకరును, ఇంకా 8 చిన్న సరఫరా నౌకలను ఇటీవల మెడిటరేనియన్, ఏజియన్ సముద్రాలలో ముంచివేసినవని బ్రిటిషు నౌకాశాఖ ప్రకటన. దక్షిణ ఫ్రాన్సులో కూడా శత్రురవాణా నౌకలపై టార్పెడో ప్రయోగించబడినవి.

సహకార సంఘాల రిజస్ట్రార్ల సభ

ఆగస్టు 1, 2 తేదీలలో బొంబాయిలో సహకార సంఘాల రిజిస్ట్రార్లందరూ సమావేశమౌతారు. రిజర్వుబ్యాంకు వారి కోర్కెపై యిది జరుగుతున్నది. దేశంలో సహకారోద్యమ అభివృద్ధికై కర్తవ్యాన్ని వీరు ఆలోచిస్తారు గ్రామీయ ప్రజల ఋణసౌకర్యాల విస్తరణను గురించి వీరు చర్చిస్తారు.

బర్మాయుద్ధం

(1-వ పేజీ తరువాయి)

యిన, గాయపడ్డ శత్రువుల శవాలెన్నో మన కంటబడ్డాయి. ఉఖ్రుల్ వుత్తరాన శత్రువు స్థిరమైన స్థావరాలు యేర్పరచుకున్నాడు. ఇంకా వూళ్లో భీకరంగా పోరు సాగుతోంది. రోడ్డు పక్కల స్థావరాల నుంచి వాడు ఉపసంహరించుకొంటూన్న కొద్దీ మనసేనలు బాగా హింసిస్తున్నాయి రోడ్డువెంట పోతూన్న శత్రుశకటదళం 200 మంది సైనికులు బాగా దెబ్బతిన్నారు. రెండుచోట్ల వాళ్లను చుట్టుముట్టాగూడా.

మణిపూరు రస్తా తూర్పున షోర్బాంగ్ ప్రాంతం నుంచి గూడా శత్రువు వెనక్కితగ్గుచున్నాడు హెంగ్‌జాంగ్ పోరాటంలో 40 మంది శత్రువులు మృత్యువాతబడ్డారు. పాలెల్ తూర్పున వాడి సంచలనం బాగా హెచ్చుగానే వుంది. పాలెల్ తూర్పున 8 మైళ్లలో వున్న ఖుజీఖునోదగ్గర మనస్థావరాలను చొచ్చుకు రాజూచాడు. మన శిబిరంపై అగ్నిగోళాలు నుప్పించారు. ఖుజ్జిప్రాంతంలో కొంతమందినిఖైదీలుగ పట్టుకున్నాం.

బిషణ్‌పూర్ రంగంలో సిల్చార్ రస్తా 25 వ మైళ్లరాయిదగ్గర రోడ్డుబ్లాకును తొలగించాం. ఇంఫాల్‌కద్ద శత్రుసంహారం చేశాం. వాల్గు సెలలో ఇంఫాల్ రంగంలో 11 వేలమంది శత్రువులను చంపాం మాంగ్డా దక్షిణాన చిరాండన్‌వద్ద శత్రువును తిరగగొట్టాం. మోగాంగ్ పశ్చిమాన 30 మైళ్లలో గట్టి దెబ్బతీశారు. దాన్ని తిరుగగొట్టాం. మోగాంగ్ నుంచి 12 మైళ్లు వైనాసేనలు ముందుకు వచ్చినవి.

సమీక్ష

న్యూఢిల్లీ, జూలై 8:

ఉఖ్రుల్ దాకా మనం పోవటం, ఇంఫాల్ రంగంలో ఆదేపనిగ శత్రువు వెనక్కి తగ్గటం ఇవి ఈవారం విశేషాలు. పరిస్థితులు చూస్తే ఇంఫాల్‌పై పెద్దదెబ్బ కొట్టి ఎత్తు ఇప్పటికి విరమించుకొన్నట్లే వుంది. ఉత్తరబర్మాలో మనం పట్టుకొన్న ప్రాంతం హుళశక్కిగాని శత్రువులు చాలా మందిని మట్టుబెట్టాం. చాలా సరంజాము పట్టుకున్నాం. ఈవీడాది బర్మారంగంలో 40 వేలమందిని చంపాం.

మిట్కినాలో విమానాశ్రయంపై శత్రువు తిరుగుదాడులు చేశాడు. నైరృతి దిశగ మూడుసార్లు వచ్చాడు ప్రతిచోటా తిరగకొట్టిపంపాం. నైనీయులు చాలాస్వల్పంగా పురోగమించారు. విరావతినదిమీదుగా పారిపోజూసిన శత్రుయుతాలు గంగపాలైనయి. టామూవద్ద యుద్ధము జరుగుతోంది. పాలెల్ రంగంలో కొండలకోసం ఘోరంగా యుద్ధం జరుగుతోంది. బిషణ్‌పూర్ రంగంలో సిల్చార్ రస్తా వుత్తరంగా తోసుకురావాలని శత్రువు ప్రయత్నించాడు. మనం ఆపడంవల్ల దక్షిణానికి పోయాడు ఒక శత్రుయుతా వుత్తరాన వుండిపోయింది.

జిన్నాగారికి రాజాజీ సూచనలు

(1-వ పేజీ తరువాయి)

మెజారిటీ విడిపోవలెనని సూచించినట్లయితే (హిందూస్థానంలో చేరని ప్రత్యేక ప్రభుత్వంగా తమ రాష్ట్రం వుండవలెనని నిర్ణయించితే) పరిహద్దులలోని మండలముల ప్రజాభీష్టమునుసరించి రకం కాని రీతిని, ఆ నిర్ణయమును అమలు చేయదమను. ఆ మండలములు యథేచ్ఛగా పరిహద్దులలోని ప్రభుత్వములలో దేనిలోనైనా చేరగలవు. జనవాక్యం నిర్ణయం కౌకమునుపు అన్నిపక్షములు తమ వాదములను ప్రచారం చేయవచ్చును.

వాల్గల సూచన: విడిపోయే పక్షంలో, ఉభయప్రాంతములకు మధ్యరక్షణ, వ్యాపారం, రహదారులు, ఇతర ముఖ్యవిషయములలో ఒడంబడిక కుదరవలెను.

అయిదవ సూచన: జనాభా మార్పు ఏదైనా జరగవలసివస్తే, అది కేవలం స్వచ్ఛందంగానే జరగవలెను.

ఉత్తర ప్రత్యుత్తరాలు

ప్రస్తుతం కూడ మహాత్ముడు ఈ సూచనలను ఆమోదించుచున్నాడనియు, వీటి విషయమై తన అభిప్రాయమును స్పష్టంగ తెలుపవలయుననియు న్యూఢిల్లీ నుండి రాజగోపాలాచారిగారు జిన్నాకు ఈ సంవత్సరం ఏప్రిల్ 8 వ తేదీన లేఖవ్రాసిరి॥ ఏప్రిల్ 17 వ తేదీన మరొకలేఖ, జూన్ 30 తేదీన ఒక తంతివార్తయుకూడా పంపిరి. ఇందులకు ఈసూచనలను అంగీకరించు బాధ్యతను తానే స్వయంగ వహింపవీలు లేదనియు, ముస్లిలీగు కార్యసంఘసభలో దర్పకు తెచ్చుటకు తాను సిద్ధముగనున్నట్లు జిన్

మహోమ్స్ పిల్సు

అసలైన దాంపత్యసౌఖ్యమునకు

హానిలేకయే చురుకుగాను, గ్యారంటీగాను పనిచేయును. పిన్నలు పెద్దలుకూడ ఉపయోగింపవచ్చును. సంపూర్ణయౌవనమునకు పదిమాత్రలుగల ఒక పెట్టె చాలును. ఏ వయసులోనైన, యే సమయాన గూడ ఒక మోతాదు అయినప్పటికి అద్భుతంగా గుణమిచ్చును. "మహోమ్స్ పిల్సు" అనగా - పేరొందిన డాక్టరు మహోమ్స్ సైటోపిల్సు - ఈనాడే తీసికొనుట ప్రారంభించి, నిండు యౌవనము దాంపత్యసౌఖ్యము నెందుకు పొందకూడదు. ధర పెట్టె 1-కి రు. 10 పోస్టేజి ప్రత్యేకము. అందరు పెద్దకెమిస్టులవద్ద దొరకును.

ఏజంట్లు : అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్డు, మద్రాసు

Tel : Address "Starlo" Estd. 1923.

మంచి మెరుపు! ఉత్తమతరగతి!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు (రిజిష్టర్డు)

బోకువ్యాపారస్తులకు, చిల్లరవర్తకులకు, బంగారుపనివారికి దివ్యమగు అవకాశము.

	నైజు			రేట్లు		
½ అండ్ 1	నైజు	100	రాళ్లు	45	0	0
¾ అండ్ 2	,,	100	,,	35	0	0
2½ అండ్ 3	,,	100	,,	30	0	0
4 అండ్ 5	,,	100	,,	25	0	0
6 అండ్ 7	,,	100	,,	20	0	0
8-9 అండ్ 10	,,	100	,,	18	0	0
11 to 20	,,	100	,,	17	0	0

ఒక శాంపిలు ఆర్డరుచేసి నమ్మకము చిక్కించుకొనుడు.

ఇతర రకములు ఊరి దొరకును.

వివరములకు:— యస్. జె. సుబ్రమణ్యశెట్టి,

నగల వ్యాపారి, షరాబు, తిరుచినాపల్లి.

అగ్ని, మోటారుకారు భీమాకు

•యునైటెడ్ ఇండియా

ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు, ఎస్ప్లనేడ్, మద్రాసు.

టెలిఫోన్ : 4241
Grams : "UNIGEN"
పోస్టుబాక్సు : 1207.

CONTROLLED PRICES OF CIGARETTES

సిగరెట్లకు కంట్రోలుధరలు

1939 సం॥పు మద్రాసు పొగాకుచట్టము రద్దుచేయబడినది. గనుక పొగ పీల్చువారు నిలువచేయుటను అధికలాభములను పొందుటను నివారించు ఆర్డినెన్సు (హోర్డింగ్ అండ్ ప్రాఫిటీరింగ్ ప్రివెన్షను ఆర్డినెన్సు) క్రింద నిర్ణయించిన గరిష్ట చిల్లరధరలకు మించి వెల్లించకూడదు.

ప్రభుత్వముచే నిర్ణయింపబడిన గరిష్ట చిల్లరధర లీక్రింద తెలుపబడినవి:—

		రు.	అ.	0
ప్లేయర్సు బాచెలర్	50-కి	1	6	0
,, వర్జీనియా	50 ,,	1	4	0
విల్సు నేవీకట్	50 ,,			
అమెరికన్ క్లబ్	20 ,,	0	10	0
ప్లేయర్సు బాచెలర్	10 ,,	0	4	6
,, వర్జీనియా	10 ,,	0	4	0
విల్సు నేవీకట్	10 ,,			
సిజర్సు	10 ,,	0	3	6
పాసింగ్ షో	10 ,,	0	2	6
హనీడ్యూ	10 ,,			
ఎలిఫెంటు	10 ,,			
జేర్సు స్పెషల్సు	10 ,,	0	1	3
అక్బర్ షా	10 ,,	0	1	0
దసరా	10 ,,			
వాచ్	10 ,,			

ఎక్కువ చెల్లించవద్దు

ది ఇంపీరియల్ టొబాకో కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారిచే ప్రకటింపబడినది.

ISSUED BY

THE IMPERIAL TOBACCO CO. OF INDIA LTD.

CP-15

ధర్మచక్రము

[నవల]

కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణగారు

నాల్గవ యధ్యాయము.

ఆ వచ్చిన స్త్రీని చూచినంతనే చక్రవర్తినివ్వెరపోయెను. మాతరీదేవి బ్రతికి వచ్చెనా? మాతరీదేవి ఇరువది యేండ్లు చిన్నదయ్యెనా? అతని మొగపెల్ల కన్నులేయయ్యెను. శాంతిశ్రీదేవి మొగమంతయు నాశ్చర్యమయముగా నుండెను. వచ్చిన స్త్రీ చక్రవర్తి యెదుట నిలచుండెను. చక్రవర్తియెదుట స్త్రీగాని పురుషుడుగాని నడుపవలసిన సమువాచారమామె నడుపలేదు. నేలవ్రాలి ఫాలము చక్రవర్తి పాదములంట ప్రణామ మాచరించలేదు. ఆమె యాకారము చూచినచో బౌద్ధక్రమణివలెనుండెను. కాని శిరస్సునకు భద్రాకరణము జరుగలేదు. ధరించిన దుస్తులు బౌద్ధులు తాల్చు జీరాడు తెలి దుప్పటిముసుగు. మొగమున కుంకుమలేదు. కనుల కాటుకలేదు. గళముదాక నిడిన ముసుగుచేత మెడయందు మంగళసూత్రములున్నవో లేవో తెలియలేదు. విధవరాలా? సపతియా? ఆ స్త్రీ చక్రవర్తి వెంట మొట్టమొదట పరీక్షించుచూచెను తరువాత నఖ శిఖ పర్యంతము దృష్టిసారించెను. అంతలో నామెకన్నులలోనొకమాతృప్రేమ నెల్లి విరిసెను. ఆమె ఏమో చేతులు చాచి తన్ను కౌగిలించుకొనుటకు వచ్చినట్లుండెను. మువ్వురు నొక పదినిమేషముల పాటు అట్లే నిశ్చలులైయుండిరి. ఇంతలో నా వచ్చిన స్త్రీ వెనుకకు గిరుక్కున తిరిగి వాయువేగమున నచటనుండి నిష్క్రమించెను. ఆమె వెడలిపోయిన నిమేషమువరకు శాంతిశ్రీ వీరపురుషదత్తులకు తమ యొడళ్లు తమకు తెలియలేదు. ఇద్దరికిని స్మృతి కలిగినంతనే యామెను పోయి కలిసికొనుటకు ఇద్దరును బయలుదేరిరి. ఆమె యెచ్చటను కనుపించలేదు లేడివలె పరుగెత్తినదని బాణమువలె దూసికొని చన్నదని ఇదిగో యిప్పుడే యిచ్చట నుండి కదలినదని ప్రతి ద్వారస్థభటుడు చెప్పుటయే కాని యామెజాడ కనరాలేదు. చివరకు తిరిగి ఇద్దరును మొదటి గదిలోనికి వచ్చిరి. చక్రవర్తి 'ఆమె యెవరు?' శాంతిశ్రీ:—'నే నామె నిదివరకు చూడలేదు' వీర:—ఆమె నావద్ద కేలతెచ్చితిరి. శాంతి:—'నీవు పుట్టినప్పుడు నే నామెను కలసుకొంటిని. ఆమె రాజాంతఃపుర ప్రవేశము వాంఛించినది. నే నామె యందు జాలి కొలది నా బాజుబంధాలు మెడ చేతికినిచ్చి ఇది గుర్తుగా చూపించినచో ప్రవేశము కలిగింతునని చెప్పితిని. అదియొక యర్ధరాత్రము. నా కామె యొక మహోపకారము చేసెను. అప్పటి కిప్పుడువచ్చెను నాతో మాటాడలేదు. ఏదో మంత్రముచేత నాకృష్టమైన భుజగివలె నేనిచ్చట కామెను తెచ్చితిని. ఇందు జరిగినది నీకు తెలియును.

వీర: ఆమె కంతఃపుర ప్రవేశమెందుకు. ఆమె ముమ్మార్లుగల మాయమ్మను బోలియున్నది. శాం: మాతరీదేవికి మరి ఇద్దరు చెల్లెండ్రున్నారట. ఒక యామె వనవాసాంధ్ర భృత్యులరాణి వేరొకయామె యొక పాళియగానిభార్య. అతడు తన భార్యను తీసికొని కాశికి పోయినాడని పదంతి.

వీర: 'ఆమె ఈమె యేమో? అయినచో తన పినతల్లితనము దాచుటయేల. శాం: అయినచో నామె మరల తప్పక వచ్చును. వచ్చును వచ్చునన్న చక్రవర్తి ఎదలో మాతరీదేవి దుఃఖ మొత్తిగిల్లెను. అతని మనస్సేమో సుకుమార పథముల సంచరించెను. భట్టిదేవి, శాంతిశ్రీ, బాపిశ్రీ, మనస్సు వీరి ముగ్గురు చుట్టుతిరిగెను. భట్టిదేవి పట్టాభిషేక సమయమున సింహాసనముపై తన పజ్జ కూర్చుండెను. హోమకాలమున గర్భిణి యని యూర్జితకులు పరిహరించిరి. సింహాసన గతయైనప్పుడు తనమే నామె మే నొరసికొన్నవి తానో పులకితాంగుడయ్యెను. ఆమె చలించినట్లులేదు. తన తేజస్సు గర్భమున ధరించియున్నది. తనయందు తన విరాగమెందుకు. తన బాహుబలముచేత భట్టిదేవినేల సాధించెను. సాధించియా, సాధించనట్లే యున్నది. తన చేసిన ఎల్లపనులు చేసినట్లే కాడెమి? మరియే మూర్ధాభిషిక్తుడైన రాజన్యుడైనను తానుదా తన కూతు నిచ్చినచో భట్టిదేవి మనస్సప్పటికి తిరుగునేమో? తనకు శాంతిశ్రీయందు ప్రేమ కలదా? శాంతిశ్రీకి తనయందు ప్రేమ కలదా? ఆమెకు తన యందు జాలికలదు. ఆమె జాలి ప్రకటించిన సమయమున తా నామెకు కళపరచుకొనెను. ఆమెయు జాలిబరువునకు లొంగిపోయెను. గెలిచిలెచ్చిన కాంతకు ప్రేమలేదు జాలితో బిలిచిలెచ్చిన కాంతకు ప్రేమయా. బాపిశ్రీ భట్టిదేవి యంతయందకత్తె. భట్టిదేవి సౌందర్యమప్సరస్సమానము ఆమె మొగము చూచినచో మహారాణి యనిపించును. బాపిశ్రీ యందకత్తెయే కృష్ణానదికి గుండ్లకమ్మకు నేమి పోలిక? బాపిశ్రీని తనకిచ్చుటకు తన చిన్నబావ యంగీకరించునా? తండ్రితోనైన చెప్పకుండపోయి భట్టిదేవిని సాధించుకొని వచ్చెను. ఆ తండ్రి యంగీకారము లేని తను చేసిన ప్రతికార్యమును విపరీత ఫలదాయి యగునా?

ఆ మరునాడు పట్టాభిషేకమునకు వచ్చి పితృకర్మాంగముపరకు విజయపురియందే యున్న సర్వసామంతులు వెడలిపోయిరి. ఉజ్జయినీ మహారాజైన మహాక్షత్రపుడు పోవుచు పోవుచు వీరపురుషదత్తున కొకవార్త కబురుచేసెను. తనకూతురైన రుద్రధారా భట్టారికను వీరపురుషదత్తునకు భార్యగా నిత్తునని వార్తపుచ్చెను. వీరపురుషదత్తునకు భుజములు మూడయ్యెను. మహాక్షత్రపులు శకయవనులుకారు. మంచి క్షత్రియులు. క్షత్రపులు బలపరాక్రమశాలురు. దక్షిణాపథమున క్షత్రపుల పరాక్రమము పరిగణనీయమైనది. క్షత్రపులు పేగు శత్రువులకు సింహస్వప్నము. శాతవాహనులు నిశ్శేషులు లేనిచో దక్షిణాపథమంతయు క్షత్రపులకే నాడో కరగతమయ్యెడిది. ఆక్షత్రపుడు తనకు కన్యనిత్తుననెనా? ఈ వార్తను పట్టపురాణియైన భట్టిదేవితో చెప్పుమని రాజు కబురుచేసెను. ఉజ్జయినిరాజు వృద్ధురాలైన యొక ప్రతీహారిని భట్టిదేవివద్దకు పంపెను. భట్టిదేవి విని శూన్యదృక్కులతో నిట్లనెను. 'ఈ చక్రవర్తుల యంతఃపురమున పట్టపురాణులకు పలుకుబడిలేదు. పూగీయరాష్ట్రాధిపతి రాణిగారైన శాంతిశ్రీదేవియాజ్ఞ సర్వేశ్వరుకంశము శిరసావహించును. ఆమెతో చెప్పుమనెను. ఈ మాట చక్రవర్తికి వినిపించెను. అందులో బహుముఖములుగా తాడితములై వ్యంగ్యభూతములైన యాక్షేపణలలో నొక్కటి తక్కలేకున్నను చక్రవర్తికి తెలిసెను. ఆయొక్కటిమాత్రము శాంతిశ్రీదేవికి తెలిసెను. శాంతిశ్రీదేవి యంగీకరించెను. అది భట్టిదేవి యంగీకారమని ఉజ్జయినీ పతి యనుకొనెను. తరువాత పదిదినములకు రుద్రధారాభట్టారిక కానుకలతో సేనతో పరివారములతో ఇక్ష్వాకులయంతఃపుర ప్రవేశము చేసెను. రుద్రధారా భట్టారికతో పోయి పట్టపురాణి దర్శనముచేసి రమ్మని చక్రవర్తి చెప్పెను. ఆమె యట్లే చేసెను. ఆమె యేమియు నవలేదు. ఆదరించి కానకలిచ్చి పంపించెను. చక్రవర్తి రుద్రధారతో నవెను. 'రాణి యేమన్నది? నన్నుగురించి యేమియు నవలేదా' అని. రుద్రధార కేమి తెలియును. మిమ్ముగురించి యనుటకేమియున్నదనెను. మనిషి నెత్తురు త్రావిన పులికి దప్పిక తీరనట్లు చక్రవర్తికి కామదాహము తీరలేదు భట్టిదేవి విరహము పదిమంది భార్యలతో తీరునని యతని యుద్దేశము మరియు చక్రవర్తి బాపిశ్రీని పెళ్లాడియాడిన కాని భట్టిదేవికి తనయందు రాగము పుట్టదనుకొనెను. ఒకదానికి నొకదానికి నేమి సంబంధము. రుద్రధారగాని, శాంతిశ్రీ కాని భట్టిదేవియంత యందకత్తెలుకారు. బాపిశ్రీ యంత యందకత్తె తాను బాపిశ్రీని వివాహమాడినచో భట్టిదేవికి తెలియును. ఏమని? తనవలెనుక్షత్రియయైన రుద్రధారకు రుద్రధారకలదు తనవలె మహాసౌందర్యవతియైన బాపిశ్రీకి బాపిశ్రీకలదు. చక్రవర్తి కేమిగాటు? తనకే లోటని తనకు తెలియును. ఇది చక్రవర్తి వాదన. ఏమివాదన? నేనా వ్యూహములు పన్ను బుద్ధినిశితత్వము, అంతే చిన్నతనములో తండ్రిసంపాదించిన మహాసామ్రాజ్యమునంతయు రాజనీతి వైశారద్యముచేత తండ్రి నిమించినా డని పించుకున్న బుద్ధివైశారద్యము. తన్ను చూచినంతనే పరసేనావ్యూహము బ్రద్దలనునట్టి తేజోదుర్నిరీక్షత పినతో యీ వాదనలోని లేశదినము పొసగునా? స్త్రీప్రేమ యనునది వేరే సామ్రాజ్యము అచ్చటి చక్రవర్తిత్వము ఈ చక్రవర్తిత్వము వంటిది కాదు.

ఒకనాడు చక్రవర్తి తన చిన్నమేనత్తగారింటికి వత్తునని కబురంపించెను. వారిల్లంతయు పచ్చని తోరణాలతో లెల్లని ముగ్గులతో మనమన నడచు పరివాటకలగుంపుతో మంగళార్థాతికలతో ద్వారద్వార నిశితాక్షులను ప్రతీహారులతో వెండిబెత్తాలవారితో గలగలలాడెను. చక్రవర్తి పోయి ముందరి సావడిలో జరీపనులు చేసిన పట్టుపరుపుల మీద పట్టుదిండ్లపై నొరగి కూర్చుండెను. సభయంతయు నైపోయినతరువాత భోజనవేళ మేనయత్త ఇట్లనెను. 'ఇన్నాళ్లకు మా యింటికి వచ్చితివి. మేము నీకేమి యీయగలము' 'ఈయదలచుకొన్నచో యిచ్చునటే లేదా' అని చక్రవర్తియనెను. మేనత్త భర్త యీసర్వము మీద మేమిచ్చునదేమి మీరు తీసికొనినదేమి? మీకేది కావలసినది తీసికొనిపోవచ్చునని నెను. చక్రవర్తి నెమ్మదిగా నవ్వుచు 'అయినను యీయగా పుచ్చుకొనుటలో నొకరమ్యత లేదా యనెను'. ఆ మందహాసములో నతని యర్థము భార్యాభర్తలకు తెలిసెను. మేనత్తభర్త 'మీయిష్టము, లగ్నమెప్పుడు పెట్టించుమన్నప్పుడు పెట్టింతు'ననెను. చక్రవర్తి:—మీరు క్షత్రియులు. నేనొడునో కానో, నాకు పిల్ల నిత్తురాయనెను. బ్రాహ్మణ్రి నొచ్చుకొని 'అదియేమయ్యా నీయంత క్షత్రియులము మే మారుమో కాదో. శాంతి మూలచక్రవర్తి స్వర్గమునుండి నేలకు దొరలిపడుమాట యన్నావనెను వీరపురుషదత్తుని ఎదలోపలి ఎదలో కదలీకదలని కదలిక యుపశమించెను. చక్రవర్తినోట నీ యనుమానము మొదటిసారి బహిర్గతమగుబరేజాము ప్రొద్దువేళ మొగ్గలు బిచ్చలని మృదు తుషారములకు బలసి ఔషధమైన కొంతికి విడిలి ప్రొద్దున విచ్చిన పూలతోడి మల్లె పొదవలె, నందన వనారామ వీధి కాందోళిత మందవాయు సంచాలితా సురకన్యాకారికాది పరిమళలహరీ పరివాహ ప్రబ్రహ్మచారి చేలాంచలాభిరామమృదు మనోహరాకారాప్సర స్త్రీర్థమువలె బాపిశ్రీ చక్రవర్తికి కైవసమయ్యెను. తత్ప్రథమసమాగమము చక్రవర్తికి భట్టిదేవీ ప్రసాదన ప్రథమ సోపానమువలె సుకుమారపాదవిన్యాసమంజులమయ్యెను. ఆనాటిరాత్రి బహుకాలమునకు తన కోర్కెతీరిన బాపిశ్రీ దేవళపు విమానపు గూటిలో నత్తుకొన్న పారావతివలె భర్తయెద కత్తుకొని 'నేను నీకు కామారియైన భార్యనవెను.' చక్రవర్తి నీవు పండితుని కూతురవు అని తెలియకుండనే యోగ్య ప్రతివచనము చేసెను. మరునాడొక పండితుని యడిగెను అతడు దానియర్థమును చెప్పెను. చక్రవర్తికి నొకధైర్యముతోచెను. తాను చేసిన పని అనినమాట తనకు తెలియకుండనే యొక పొసగింపులో నమరి యుండునని.

ఒకనాడు చక్రవర్తి పట్టమహిషి ఇంటికి వెళ్లెను. ఆమె యర్ఘ్యపాద్యమ్ములిచ్చి సుఖాసీనుని చేసెను. కొని దూరమున నిలచుండి చక్రవర్తితో నతని పాల్యవర్గములోని యొక వ్యక్తి మాటాడు చున్నట్లు మాటాడుచుండెను. చక్రవర్తి ఇట్లనెను. 'నీవు నాతేజస్సును గర్భమున ధరించితివి. నాకు ఉజ్జయినీ క్షత్రపుడు తన కూతు నిచ్చెను. బాపిశ్రీనీయంతటి సౌందర్యవతి. ఆమెయే నన్ను వరించెను మా పెద్దమేనత్తగారు బౌద్ధమతస్థురాలు. ఆమెకు నేనెవ్వరనైనను పట్టింపులేదు. బ్రాహ్మణ్రిదేవికి పట్టింపే. ఆమెయు తన కూతును నాకిచ్చెను. నేను క్షత్రియుడను కానా? నిన్ను బలవంతముగా తెచ్చితననికోపమా? రాక్షస వివాహములు స్మృతు లొప్పుకొన్నవే. శ్రీకృష్ణుడు రుక్మిణీదేవి నెత్తుకొని పోయెను. నీకు నాయందేల ప్రేమ లేదు? నేను సుక్షత్రియుడను కాననియా? లోకమునందలి ప్రవాదమునే నమ్మెదవు గాని నన్ను నమ్మవా? నా చిత్రపటమును నాతల్లి తండ్రుల చిత్రపటమును దగ్గరనుంచి చూడుము. నేను వారికడుపున పుట్టని చోనంత దగ్గరిపోలిక లుండునా?' యనెను. భట్టిదేవి:—అయ్యో! ఇది యేమి! తమరు క్షత్రియులు కారని ఇందెవరనిరి! నేను మిమ్ము ప్రేమించుట లేదని ఎవరు చెప్పిరి? భార్య భర్తను ప్రేమించక యేమిచేయును? మీరే వివాహములపై వివాహములుగా చేసికొనుచున్నారు. నేను వలదంటినా? ఈ రాజ్యములో పట్టమహిషుల కధికారమేమున్నది? అత్తగారు మాతదీదేవి యేమి యధికారము చెల్లించినది? నే నేమి చెల్లించవలయును. మీరనెడు మాటలు నాకర్థముకాలేదు అంతే' చక్రవర్తి తనదారిని తాను వెడలిపోయెను. ఆయన యుద్దేశము భట్టిదేవి తన వద్దకువచ్చి తనపై చేయివైచి తన్ను కౌగలించుకొని రుద్రధారాదులవలెనటించునని. ఆమె యట్లుచేయలేదు. చక్రవర్తికి పట్టమహిషిమీద కొంచెము కోపమువచ్చెను. ఆయనకే ఆశ్చర్యమయ్యెను. ఆమె మీద తనకు కోపము వచ్చినదనగా నన్యతః తనకు స్త్రీనిమయమున సంతోషము కలిగినదన్న మాట. ఆస్త్రీ ఎవరు? బాపిశ్రీయా? రుద్రధారయా? శాంతిశ్రీ ప్రసక్తి లేదు. శాంతిశ్రీ తన్నొక విధముగా ప్రేమించుచుండెను. ఆ ప్రేమకు పట్టువిడుపులు లేవు. కాలాకాలములు లేవు. ఎత్తులు లేవు పల్లములు లేవు. అది యుపచార పెట్కువ కలిగిన ప్రేమ. ఒక బౌద్ధయువతి తోడి సంపర్కమువలె నుండెను. కాని శాంతిశ్రీ పజ్జనున్నపుడు చక్రవర్తి హృదయము ప్రశాంతముగా నుండును. ఆమె బుద్ధదేవుని దయ, శాంతి కృప మొదలైన వానిని గూర్చి ప్రసంగించును. వైదికదేవతలు కామక్రోధాది దోషపూరితులు, బుద్ధదేవు శాంతదోషుడని, బుద్ధదేవు నాశ్రయించినచో మనస్సు నిర్వికారియై శాంతమగునని, తన మనస్సు శాంతముగా నుండుట కదియే కారణమని యామె యనును. ఆమె మాటలు నిజములవలె కన్పించును. బాపిశ్రీ సౌందర్య వాహినిలో నెన్నిక్రుంకు లిడినను తనివి తీరకుండనుండెను. భట్టిదేవితోడి పట్టి ప్రసంగమే హృదయమునకు పరితృప్తి కలిగించుచుండెను. భట్టిదేవి మొగము చూచినచో నీపు తాను చక్రవర్తి ననిపించుచుండెను. బాపిశ్రీవద్ద తాను కాముకుని వలెనుండెను. రుద్రధార ఇంట చక్రవర్తి కొక విచిత్రానుభూతి కలుగును. విచిత్రములైన భావములు లేకెత్తును. తాను క్షత్రియుడు కాడు. ఆక్షత్రియు తన్నుపొందిన దేమాయని. అటనుండి వెలికివచ్చి తానేల క్షత్రియుడను కానను కొనును. రాజకార్యముల నుండి విడివడి యంతఃపురమున నున్న వేళలో చక్రవర్తికి మనశ్శాంతి లేదు.

ఒకనాడు బాపిశ్రీ చెల్లెలు పట్టిశ్రీ యక్కగారిని చూచుటకు వచ్చెను. ఆమె పదునాలుగేండ్ల బాలిక. ఆమెను చిదిపి దీపము పెట్టవచ్చును కొంచెము పొట్టిది. గిలకవలె నుండెను. కాశీరత్నమువలె నుండెను. చిన్ని మొగము. అందులో చిన్ని నొసలు. చక్కని కన్నులు. తమ్ములపాకు తీగకు చిటారు కొమ్మనున్న లేయాకులలో నొక చివరిచిన్ని యాకువలె నుండెను.

ఆమె కట్టిన చీర, తొడిగిన రైక, యామె యొడలిపైకి వచ్చిన చిరుజవ్వనమును చిన్న పళ్ళెరములో పెట్టి యిచ్చిన ట్లుండెను. ఆమె బాపిశ్రీ సౌధపురోభాగమున నిలచి తోటలో నొక పువ్వుకోయుచుండెను. చక్రవర్తి వచ్చినంతనే చూచి యామె కొక చిన్నారి సిగ్గయ్యెను. చక్రవర్తి యాజాను బాహువు, ఆరడుగులయెత్తు మనిషి. పట్టిశ్రీ నాలుగడుగులలో పెత్తు. వింధ్యపర్వతమువద్ద చిన్నిలతకూన నిలచున్నట్లుండెను. చక్రవర్తి యామెను చేతులలోని కెత్తుకొని లోనికి తీసికొనిపోయెను. ఆమె గిలగిలలాడెను. చక్రవర్తి చేతులలోనున్న యామెను ముద్దిడుకొనెను. ఆమె 'మాయమ్మతో చెప్పెద'ననెను. చక్రవర్తి నవ్వెను. ఇంతలో బాపిశ్రీ వచ్చెను. చక్రవర్తి ఇట్లనెను. 'చూచితివా నీ చెల్లెలు. నేను దానిని ముద్దిడుకొనరాదట. దాని యప్పగారి చెక్కిలికి దాని చెక్కిలికి నంతభేదమున్నదా?' యని. చక్రవర్తికామె కత బాపిశ్రీ యెరుగును. చక్రవర్తివిషయమున అప్పటికే నలుగురుభార్యలుకలయతని విషయమున నీర్ష్యపొంది యేమి లాభము. బాపిశ్రీ నవ్వుకొని యొకనవ్వు నవ్వెను. చక్రవర్తి పట్టిశ్రీ నొకచోట కూర్చుండబెట్టెను. ఆమె కుదించుకొని పయ్యెకొంగొడలెల్ల క్రమ్ముకొనునట్లు లాగికొని మొగము గంటువెట్టుకొని యొక చిన్న పడమువలె కూర్చుండెను. చక్రవర్తి యామె చెక్కిలి గీటబోయెను. ఆమె 'ఇదిగో నాజోలికి వచ్చితివా!' యనెను. అత డిదివర కెన్న డెరుగని బ్రహ్మానందమనుభవించెను. నలుగురు భార్యలనుండి యొక్క గడ్డింపుమాటలేదు. తన్ను లెక్కసేయకపోవుటలేదు. ఈ పసిపిల్లకు తాను పేనమామ కొడుకువలె కన్పించుచున్నాడు గాబోలు. చక్రవర్తి ఇట్లనెను 'నే నెవరనుకో?' పట్టిశ్రీ:—'నీవా యెవరవేమి?' చక్రవర్తి:— నే నెవరనో మీ యక్కనడుగుము. పట్టి:—అడుగనక్కరలేదు. నాకు తెలియును. చక్ర:—తెలిసినచో చెప్పుము. పట్టి:—నీపేరు వీరపురుషదత్తుడు.' బాపిశ్రీ నోటిమీద చేయిపెట్టుకొని భయపడుచు చెల్లెలి నదలింపబోయెను. చక్రవర్తి బిరుగబడి నవ్వి 'నేను నీకు మగుడనో చెప్పు'మనెను. ఆమె 'నీవు నాకేమియు కావనెను. చక్ర:—నే ననినచో నీపు లెక్కలేదా? పట్టి:-లేదు. చక్ర:-(నవ్వుచు) నిన్నేమి చేసెదనో చూడుము. పట్టి:-ఏమి చేసెదవో చేసికో, నీవసలు నన్నెరుగవు. చక్రవర్తి మరల నామెను మంచించబోయెను. ఆమె కూర్చున్నచోటినుండి ఎగిరిదూకి ఇంక నేను మీ యింటికి రానని బిర బిర నడచిపోయెను. చక్రవర్తి పోవుచున్న యామెను కొంగుపట్టుకలాగి వదలిపెట్టి నిలబడి యొక్కటే నవ్వుట.

కాని బాపిశ్రీకి మనసులో చాల భయము వేసెను. ఆనాటి మధ్యాహ్నము చక్రవర్తి రాజకార్యములు చూడబోయెను. బాపిశ్రీ తన పుట్టినింటికి పోయి జరిగిన సంగతి నంతయు తల్లితో చెప్పెను. ఇటనెను. 'దీని కిది తగదు. చక్రవర్తిని తోటకూరలో పురుగును తీసివేసినట్లుతీసివేసెను. ఆ యనకు కోపము వచ్చునని నాకు భయము వేసెను. మరదలుకదా యని సరాగ మాడినచో నేమి దీనిమాటలు, దీనిచేతలు? పట్టిశ్రీ:—నీకు మగడైనచో నాకు మగడా? మాటమాటకు ముద్దిడవచ్చునేమి? కొంగుపట్టుకలాగనేమి? నన్ను తన్నివలెత్తికొమ్మన్నారు? నేనసెకిదే నిజమనెను. తల్లి యేటు చెప్పుటకును పాలుపోక యూరకుండెను. ఆ నాడు రాత్రి చక్రవర్తి బ్రాహ్మణ్రి యింటికి వచ్చెను. పట్టిశ్రీ చక్రవర్తికి కనిపించలేదు. అతడు మేనత్తతో పట్టి యెచ్చటనున్నదని యడిగెను. ఆమె 'నీమీద కోపము వచ్చినది. ఆ గదిలోపోయి లోన గడియవేసికొని పరుండినదని చెప్పెను. చక్రవర్తిపోయి తలుపు తట్టెను. ఎంత తట్టినా నామె తలుపుతీయలేదు. చివరకు తల్లి కోపపడగా తలుపు తీసెను. చక్రవర్తి: 'పట్టీ ఎందుకీ అంత కోపము. నేను బావను కానా? నే నెవరో చెప్పవు'నెను. ఆమె నీవు వీరపురుషదత్తుడవనెను. బ్రాహ్మణ్రి: 'ఛీ నోరుమూయుము. బావయనలేవా?' యనెను.

పట్టి:—నాజోలికి రానిచో బావయుండును. చక్రవర్తి:-నీవు నన్ను బావయనలేదు. నేను నీజోలికి వచ్చెడిదే నిజము. పట్టి:—వచ్చినచో లెంపకాయలు తింగు'వలెను. చక్ర:- 'ఏదీ కొట్టుము' మీ దికిపోవుటయు, బ్రాహ్మణ్రి యచటనుండి నవ్వుచు నేదోపనిమీద పోవుటయు నొకసారి జరిగెను. చక్రవర్తి యామె చేతులు పట్టుకొని పెనగులాడుచున్న యామెను రొమ్ముమీదికెత్తికొని బవచ్చుంబన, బలవత్పయోధర సంస్పర్శలను, బలవజ్జఘన పరిమార్జన, బలవచ్ఛిరోజాకర్షణము. ఆమె యేడ్చుచు కదలించుకొని పోజూచెను. చక్రవర్తి యామెను పట్టుకొని 'ఓసి పట్టీ తుమింపుము తుమింపుము. నాకు నలుగురు భార్యలున్నారు. నేను నీకు బావనైనను చక్రవర్తికదా? నాయందు నీకింత కోపమేల? నీవింకెవరినైన ప్రేమించితివా? ప్రేమించినచో నేను చేసినది దోషము. ప్రేమించుచో నీకు భయములేదు. నిన్నుకూడ నేను పెండ్లాడెదను. నా భార్యలు నలుపురులో నెవ్వరు నాకెరుకు మాటాడెడువారు లేరు. నన్ను తిరస్కరించువారు లేరు. నే నత్యాచారము చేసినచో చివరకు దుఃఖపడుటకుకూడ వారికి భయముగా నున్నది. నిన్ను నేను పెండ్లాడెదను. కాని దానికొక నియమమున్నది. నీవు నన్ను చక్రవర్తివలె చూడనిచో, ఈనాడు నన్ను రక్కగీరినట్లే నన్ను వద్దనకు రానీయనట్లే రానీయక పోనిచ్చుటలో కొంత రానిచ్చుట యున్నట్లే నీవు నిత్యము ప్రవర్తించవలెను. అట్లయినచో నిన్ను పెండ్లాడెదను. అందరును చక్రవర్తి చక్రవర్తి. ఏమి చక్రవర్తి? ఈ రాజవంశములో పుట్టుటయే తప్పు. నేను రాజవంశములో పుట్టలేదని జెప్పెడివా లెవరైన నన్నచో నెంత సంతోషింతును. ఈ బ్రతుకు బరువు మోయలేకున్నాను. కొంద రవునందురు. కొందరు కాదందురు. కాదని గట్టిగా చెప్పరాదా? సుఖపడుదును.'

పట్టి చక్రవర్తివంక నివ్వెరపోయి చూచుచుండెను. ఆమె పారిపోలేదు. చక్రవర్తి మరల నవ్వి యామెను కొంగుపట్టి లాగెను. ఆమె ఇదిగో లెంపకాయ యని చక్రవర్తి చంపమీద ఫెడీలనవేసి నవ్వుచు గదివదలి వెడలిపోయెను.

హెచ్చరిక

మాయొక్క మందులను, గ్రంథములను పేటెంటు మందులను విరివిగా కొనువారికి తగు అడ్వైజెమెంటు మెటీరియలుతో కూడా సక్రమముగా సప్లై చేయబడును. మరియు ఆయా ఆర్డర్లనుబట్టి తగు కమీషన్ కూడా యివ్వబడును. కాన కావలసినవారు వెంటనే విరివిగా ఆర్డర్లు యివ్వ వచ్చును.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి. (M. S. M. Ry)

గొప్పరకం గడియారాలు

జూయల్ అండ్ లివర్ పిట్టింగు స్విస్ తయారీలు చేతి పనిగా చూపును. 3 సంవత్సరాలు గ్యారంటీ. క్రోమియంతో. గుండ్రనిది లేక చతురదరము రేడియం యారము రూ. 14-8. మేలురకము రూ 16-8. స్త్రీలకైజు రూ 18. రోల్డు గోల్డు రూ 22. క్రోమియంలో రూ 25. మేలురకం రూ 30. రోల్డుగోల్డు 10సం॥లు రూ 35. మేలురకం రూ 38. పోస్టేజి అ.10 వేరు. ఏ 2 గడియారాలైన ఉచితం. స్టాపులోవ్రాయబేసినకు కుదింపబడును.

H, DAVID & Co,
(A, M,) Post Box No, 11424,
Calcutta,

అన్నిదగ్గులు ఉబ్బసమునకు ఆయాసమునకు

కాశ్మీర్ దివ్యమైనది

గిరిజా కంపెనీ,
రాజమండ్రి.

GRIPE-COL

గ్రైపుకోల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, మలబద్ధకము, అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, వైద్యాధులను రాకుండ కాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

"నేను చనిపోతానని ఎవరన్నారమ్మా"

కోపించుకోకు, బిడ్డా. ఎవరో, జమ్మిగారి 'లివర్ క్యూరో' సంగతి తెలియనివాళు అన్నారులే.

జమ్మిగారి లివర్ క్యూర్

శిశువుల లివర్, స్ప్లీన్ వ్యాధులకు ఆశ్చర్యమగునివారిని.

అన్నిచోట్ల అమ్మబడును.

జమిత వెంకటరమణయ్య అండు సన్స్

మైలాపూరు, మద్రాసు. సబ్ ఆఫీసు:-కుంభకోణం. (యస్. ఐ. రైల్వే.)

బ్రాంచీలు:- బొంబాయి, కలకత్తా, లోన్లో, తిరుచినాపల్లి, పెంనుహూరు, విజయనగరం.

జర్మన్లకు చేజిక్కిన

యుద్ధఖైదీలకు పంపే

ఉత్తరాలు, బంగీలు

జర్మన్లకు చేజిక్కిన యుద్ధఖైదీలకు మీరు వ్రాసే లేఖలు ఏ చిక్కూ లేకుండా, సాధ్యమైనంత త్వరలో వారికి నిశ్చయంగా చేరాలంటే, మీరు దయచేసి ఈ క్రింద తెలిపిన నిబంధనలను అనుసరించాలి:

★ అడ్రెసు వ్రాసేపద్ధతి:

(i) శిబిరం అడ్రెసు మీకు తెలియనప్పుడు

Prisoners of War Post
Kriegsgefangenen Post
Regtl. No.....Rank.....Name.....
Indian Prisoner of war No.....
Camp.....
Country.....

(ii) శిబిరం అడ్రెసు మీకు తెలియనప్పుడు

Prisoners of War Post
Kriegsgefangenen Post
Regtl. No.....Rank.....Name.....
Indian Prisoner of War in German hands,
c/o Agence Centrale des Prisonniers de guerre,
Palais du Conseil General,
GENEVA, Switzerland.

(iii) ఖైదీ ఇదివరలో వున్న ఇటాలియన్ శిబిరం అడ్రెసు తెలిసి వుండి, అతడు జర్మన్ శిబిరంలోనికి మార్చబడిన సంగతి తెలియనప్పుడు

Prisoners of War Post
Kriegsgefangenen Post
Regtl. No.....Rank.....Name.....
Former Indian Prisoner of war in Italy
at Camp.....
c/o Agence Centrale des Prisonniers de guerre,
Palais du Conseil General,
GENEVA, Switzerland.

★ కవరుకు పెనుకవైపు, లేఖ పంపే వ్యక్తి పేరు, అడ్రెసు ఇంగ్లీషులో వ్రాయాలి. సర్వీస్ ఉద్యోగులు దరఖాస్తుచేయవలసిన అడ్రెసు సంగురించి ప్రత్యేక నిబంధనలు జారీ చేయబడి వున్నవి.

★ జర్మనీలోగాని, జర్మన్ ఆక్రమిత ప్రదేశంలోగాని, శిబిరంవున్న స్థలాన్ని ఎంత మాత్రమూ పెట్టకూడదు. శిబిరం నంబరును మాత్రం వేసి, దానితోపాటు ప్రదేశమో సూచించాలి.

★ పూజల మార్గంమీదుగా వెళ్లే తపాలా ద్వారా పంపేలేఖలకు తపాలావాళ్లే బాధ్యులు. ఆ లేఖలను మామూలు ఉత్తరాల రీతిగానే పోస్టులో పడవేయవచ్చును. విమాన తపాలాద్వారా పంపవలసిన లేఖలను ఎనిమిదణాలాన్నున తగ్గింపరేటు నిర్ణయించబడినది. శత్రువులకు చేజిక్కివున్న యుద్ధ ఖైదీలకు మీద ఎన్ని పుత్తరాలైనా పంపవచ్చును. దీనికి మితిలేదు.

★ జర్మన్లకు చేజిక్కిన యుద్ధఖైదీలకు ప్రయోజనంగా బంగీలు పంపే సందర్భంలో, అనుసరించవలసిన నిబంధనలు, పోస్టు ఆఫీసు సర్క్యులర్ నంబర్ 52, లగస్టు, 41 లో వున్నవి. ఈ నిబంధనలు అప్పుడప్పుడు సవరింపబడుతూ వుంటాయి. వీటిని గురించిన వివరాలను అన్ని తపాలా ఆఫీసులనుండి పొందవచ్చును.



ఈ సమానాలో క్రింద గీతలుగల వివరాలు కేవలం ఉదాహరణకు మాత్రమే తెలియజేయబడినవి. మీరు ఏ యుద్ధఖైదీకి వ్రాస్తున్నారో ఆ వ్యక్తికి సంబంధించిన వివరాలను స్పష్టంగా జాగ్రత్తగా అడ్రెసులో చేర్చాలి.

AAA 962 TG

శతమూలికాదివేహ్యాము & లోహభస్మకసింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.

స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.

ఆంధ్ర దేశమంతటా మా బ్రాంచీలు కలవు.

శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరావైద్యశాల,
రాజమండ్రి, తూర్పుగోదావరి

నరసన్నపేటలో ఆహార పదార్థముల కొరత

సివిల్ సప్లయిల కమిషనరుకు విజ్ఞప్తి

నరసన్నపేట, జూలై 8: నరసన్నపేట ప్రజాక్షేమసంఘ కార్యదర్శి కే బసవరాజుగారు ఈ క్రింది తీర్తిగార్త పంపుచున్నారు:—

అడ్వొకేటు, ప్రజాక్షేమ సంఘాధ్యక్షుడునగు శ్రీ ఏ. వి. ఎన్. శర్మగారి ప్రార్థింపగా సివిల్ సప్లయిస్ కమిషనరు జిల్లా కలెక్టరు సబ్ కలెక్టర్లతో సహా గత నాల్గవతేదీని నరసన్నపేట విచ్చేసిరి. ఆహారపదార్థముల సరఫరా తగినంతగా లేకపోవుటచేత ప్రజలు పడుచున్న కష్టములను దాదాపు రెండువేలమంది ప్రజలు కమిషనరుగారి కెరిగించిరి. లారీకలీబోర్డు క్రింద పనిచేయుచున్నవారి కష్టములను ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విశదపరిచిరి. ప్రజలు తిండిలేక యెట్లు మాడుచున్నది శ్రీ చల్లా బసవరాజుగారు తెలిపిరి. కమిషనరుకు చాల జాలికలిగెను. తగిన సహాయము చేసెదనని ఆయన వాగ్దానము గావించెను.

ధాన్యాన్ని స్వాధీనంచేసుకుంటున్నారు

తెనాలి, జూలై 6:— తెనాలితాలూకా యడ్లపల్లిగ్రామంలో 6000 బస్తాల ధాన్యాన్ని నిజాంపట్నంలో 2000 బస్తాల ధాన్యాన్ని అధికారులు కంట్రోలు పరకు రైతులనుండి స్వాధీనం చేసుకున్నారు.

తెనాలి రేషనింగు డిపోలలో మంచిబియ్యం యిచ్చుట లేదు

తెనాలి, జూలై 6:— తెనాలి రేషనింగు బియ్యపు డిపోలలోని బియ్యంలో మంటి గడ్డలు వడ్లు చిట్టు నూకలు కలిసి తుప్పునాసన కలిగినది అమ్ముచున్నారని ప్రజలు గర్గోలు పెట్టుచున్నారు. అధికారులు తగిన శ్రద్ధతీసుకోకపోవడం లేదని ఆందోళనగా వున్నది. (స్వ. వి.)

స్మారకసభ

నిడదవోలులో రేపు తేదీ సాయంకాలము స్థానిక "శ్రీ సరస్వతీ నాట్యమండలి" వారు శ్రీయుత కోలవెన్ను కామేశ్వరరావుగారి అధ్యక్షతను సమావేశమై కీ. శే. నాట్యకళా ప్రపూర్ణ ముంజులూరి కృష్ణారావుగారి మరణమునకు సానుభూతి తెలిపిరి. సభకు పలువురు విచ్చేసిరి. శ్రీ పంతులుగారి గుణగణములను వారి భూమికల గూర్చియు శ్రీ కాట్రావులవల్లి సూర్యనారాయణ మూర్తిగారు, శ్రీమూర్తి సత్యనారాయణగారు వగైరాలు ప్రసంగించిరి.

పిమ్మట వారిమరణమునకు మిగుల విచారించుచు వారి కుటుంబమునకు సానుభూతి తెలుపుచు తీర్మానం చేయబడెను.

కార్మికనాయకుల అరెస్టు

విశాఖపట్నం, జూలై 8: చిట్టివలస జూట్‌మిల్ కార్మికులు తమ కష్టాలను చెప్పుకొనుటకు 2000 మంది (ఇందులో 300 మంది స్త్రీలు) శనివారం 1 వ తేదీ రాత్రి (శనివారంరాత్రి) 10 గంటలకు పోలీసువారు ఆపారు సంఘనాయకులైన శ్రీ యం. వీరభద్రం, ఈశ్వర జోగారావు, గుర్కా అప్పలస్వాములను అరెస్టుచేసి డిఫెన్సు ఆఫ్ ఇండియా ఆక్టు క్రింద కేసులు బనాయించారు. మరుసటి రోజున సాయంకాలం విశాఖపట్నంలో ప్రభుత్వ చర్యను ఖండించుటకుగాను సమావేశపరుపబడిన మీటింగులో శ్రీ జొన్నలగడ్డ రామలింగయ్యగారిని ప్రభుత్వము వారు అరెస్టుచేసి కేసుపెట్టారు.

మదరాసు రేడియో

జూలై 10 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 1-0 కౌసల్యా, రామకృష్ణారెడ్డి (వీణ, గాత్రం) మ॥ 1,40; 2-30 రికార్డులు, 2-10 డి. నటరాజన్. సా॥ 5-30; ఏ. వి. నారాయణప్ప. 7 0 టి. ఆర్. జ్ఞానసాగరరావు (మురళి) 8-0 భర్తృహరి ఉత్తరభాగం (తెలుగు నాటకం) 8-30 ఏ. వి. నారాయణప్ప. 10-0 జి. యస్. విజయరావు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులోవార్తలు. సా॥ 7-0 యుద్ధము మన కర్తవ్యంగూర్చి తెలుగుప్రసంగం. 7-10 గ్రామీయులకై తెలుగులోప్రసారం. 9-20 టి. ఆర్. జ్ఞానసాగరరావు.

న్యూయార్కు ప్రత్తిమార్కెటు

న్యూయార్కు, జూలై 8:

న్యూయార్కు ప్రత్తి: జూలై	22-12/22-12		
అక్టోబరు	21.65/21.65	డిసెంబరు	21-50
21-50	జనవరి	21.41/21-41	మార్చి
21 38/21-38	మే	21-20/21-20	
రిడ్లింగ్ హోదు 22-57			
అక్టోబరు (గరిష్టధర)			21-75
(కనిష్టధర)			21-62

అక్టోబరు వాయిదా ధరలు

నేటి ప్రారంభం వెల	21 62
నిన్న "	21-61
నేటి ముగింపు వెల	21-65
నిన్న "	21 68

విపరీత వర్షాలు

గుంటూరుజిల్లా రైతులసభ

రాష్ట్ర కార్యదర్శి ప్రకటన

ఆంధ్రరాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి నన్నపనేని వెంకటసుబ్బయ్యగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:—

గుంటూరుజిల్లాలో 4 వ తేదీ రాత్రి నుండి వర్షము కుంభపోతగా కురస్తుంది. ఒక్క 5 వ తేదీరాత్రి 7 దుక్కులవర్షము కురిసినట్లుగా యంత్రాలు రికార్డు చేశాయట. 4 వ తేదీరాత్రి గూడ దాదాపు అంత వర్షము కురిసింది. మొత్తం ఆ రెండు రోజుల్లో 11, 12 దుక్కుల వర్షమైనా కురిసివుంటుంది. ఇప్పటికీ తెరపిలేకుండా ఆకాశం మేఘావృతమై యున్నది. చినుకులు పడుతునే యున్నవి. ఇది మాగాని ప్రాంతాలలో నాట్లకాలం. కొంతవరకు నాట్లు పూర్తియయినాయి వేసిన నాట్లు నీటమునిగిపోయాయి. కొంత కొట్టుకుపోయింది గూడ. వేయనిచేలలో త్వరలో నాట్లు పడతాయనే నమ్మకం లేకుండా వున్నది. నారుమళ్లు గూడా మునిగిపోయాయి. ముఖ్యంగా లేతనారుమళ్లు సాంతంగా నీటమునిగిపోయాయి అందువల్ల నారు ధర విపరీతంగా పెరిగిపోతూవుంది. ఎంతో ఖరీదుపెట్టిళాని చేలలో వేసుకున్న ఆముదపుపిండి వగైరా యీ దెబ్బలో ఖాళీ. తిరిగి ఎరువు వేయాలంటే యీ విపరీత ధరలలో సాధ్యమా? ఎటుచూచినా గట్టుగూడ కనబడకుండా తెల్లగా కనుబడుతుంది ఇప్పుడు తిరిగి నాట్లుపోసి పెంచి నాట్లు వేయాలంటే కనీసం నెలరోజులైనా పట్టుగుంది. యిలా వేసినవాట్లు, ఎరువుల తొట్టుకుపోయి, నారుమళ్లు మునిగిపోయి, దిక్కుతోచకరైతులు నానా కష్టములు పడుతున్నారు చేసిన శ్రమ వృథా అయిపోయిందే, ఇంత నష్టం కలిగిందే అని రైతులు విచారపడుతూవుంటే ఇదేసమయంలో పట్టణాలలో రేషనింగుకు కావలసిన బఫర్‌స్టాకుకంటూ రిక్విజిషను, ఎక్విజిషను అంటూ ధాన్యం కోసం రివిన్యూఉద్యోగులు, పర్చేజింగు ఆఫీసర్లు గ్రామాలలోని రైతులమీద పడుతున్నారు. ఆఫీసుకోవడంలో వైనాలైతుల అవసరాలను గూడ గమనించడం లేదు. జీతగాడు నాతగాడు వడ్రంగి, చాకలి, మంగలి, మాదిగ మొదలైనవారికి రైతులు యివ్వవలసిన ధాన్యంలెక్కించరు అదనంగా వ్యవసాయంలో కౌలుమార్పుల ననుసరించి నాట్లు వేసినవాటినండి పండిన పంట ఇంటికి చేరేవరకు కలుగుతూవుండే అవాంతరాలవల్ల అవసరంగా యేర్పడే ఖర్చులను గుర్తించరు. తిండికి మనిషి 1 కి 7 బస్తాలు మాత్రం యిచ్చి యకరానికు గూడు బస్తాలు వ్యవసాయఖర్చులు క్రింద లెక్కించి మిగతా ధాన్యాన్నంతా తీసుకుంటానంటారు. గుంటూరుజిల్లా కలెక్టరుగారు, పోనీపట్టణాలలో రేషనింగుకు బఫర్‌స్టాక్ అవసరం ఎలావుందో జబ్బులు చేసే పథ్యపానాదుల అవసరాలకు పాతగింజలు గూడ రైతులకు వుండాలని యీ వుద్యోగులు అంగీకరించరు యిలా అయితే పట్టణాలలో యేర్పడిన ఆహారధాన్యాల కొరతను తీర్చే ఆతురతలో అంతకంటె ఘోరమైన పరిస్థితులకు గ్రామాలను గురిచేసినవారవుతారని, పని లేని తోజులలో తమ పొలాలు పోషించడానికి రైతులు కొంతధాన్యం వుంచుకోవాలని పైగా వాడికి 7 బస్తాలు. వ్యవసాయ ఖర్చులకు మూడు బస్తాలు చాలవని గుంటూరుజిల్లా కలెక్టరుగారితో నేను రైతునాయకులు, కోఆపరేటివు మార్కెటింగు ఫెడరేషన్ అధ్యక్షులు అయిన శ్రీ గోగినేని లక్ష్మీనారాయణ యం. ఏ. బి యల్. గారున్నూ స్పష్టపరచినాము. కలెక్టరుగారు తన పాలిధోరణిని వదలుకొన్నట్లు కనబడదు. అప్పుడే గ్రామోద్యోగులు ఏ ఇంట్లో యెంతుంది వున్నది, వారికి ఎంతపొలం వున్నదీ, ఎంత ధాన్యం వుంది లెక్కలు తయారు చేస్తున్నారు. రైతులు స్థానిక మేజస్ట్రేటులాంటి వుద్యోగుల అనుమతి లేకుండా ధాన్యాలను అమ్మరాదని దండోరా వేయించారు అంతేగాదట. ఫలానా గ్రామ ధాన్యం అంతా ఫలానా గ్రామంలోని లేక పట్టణాలలోని ఫలానా ఫ్యాక్టరీలకే యివ్వాయివ్వాలనే జోఠల్ విధానమును గూడ ప్రవేశపెడుతున్నారని తెలుస్తుంది అంటే యేమిటి? ఆరుగాలము కష్టించి పండించిన పంటను తన యిష్టం వచ్చిన ఫ్యాక్టరీకి అమ్ముకునే సాధారణ స్వాతంత్ర్యం గూడ రైతులకు లేదన్నమాట. కలెక్టరుగారి ఉత్తర్వు ననుసరించి, తన సరకును యిష్టంవున్నా లేకపోయినా యెత నష్టాన్నయినా భరించి ఆ నిర్ణీత ఫ్యాక్టరీకి తోలితీరవలసిందే. ఇదంతా దేనికయ్యా అంటే బ్లాక్‌మార్కెట్టు లేకుండా చేయడానికట. బస్తాకు 11 లకు ధాన్యాన్ని కొని బస్తా బియ్యం రు 29, 30 లకు వ్యాపారస్తులు అమ్ముకుంటూవుంటే దాన్ని అరికట్టేవారులేరు. ఎవరి లాభాలు వారివి వుండవలసిందే. పోతే లాభాలు లేకుండా శ్రమజేసి అందరికి అన్నంపెట్టే రైతుకు అన్నదాత అనే ఒకరుమాత్రం పారేస్తారు. దానికి డబ్బు ఖర్చులేదుగా. ప్రభుత్వం యీవిధానాన్ని మార్చాలేనంతకాలం రైతులు నష్టపడవలసిందే. ప్రభుత్వం యీవిధానాన్ని మార్చాలంటే మిగతావారంతా ఎలా అయితే సంఘబలాన్ని పొందిఐకమత్యంతో కృషిచేసి తమ అవసరాలను ఆ హక్కులను ఎలా సాధించుకుంటున్నారో, తీర్చుకుంటున్నారో అలాగే రైతులు గూడ వెనువెంటనే మేల్కొని తమ సంఘాలను బలపరచుకొని సంఘబలాన్ని పొంది జంకుగొంకు లేక పట్టుదలతో చేయి చేయి గలిపి ప్రభుత్వాధికారులకు తమ కోర్కెల నందజేయాలి. తమ హక్కుల నిలబెట్టుకోడానికి, తమ బాధల నివారించుకోడానికి పట్టుదలతో కృషిచేయాలి. అప్పుడే రైతులకు రక్షణ. అందాకా లేదు. సుఖము శాంతి రైతుల స్వీయరక్షణకు పూనుకుంటారా, నిమ్మళ నిరత్తిట్లు నా కేమిలే అని ఎవరికి వారు నిద్రబోతూ తమ నాశనానికి తామే కర్తలవుతారా?

నారుమళ్లకు నష్టం

నిమ్మకోలు, జూలై 6: మొన్న రాత్రి, యీరోజు విపరీతమైన వర్షములు కురియుటవల్ల భూములు అన్నీ జలమయమైనవి. చాలావర్కు నారుమళ్లు మునిగిపోయినవి. నారు మునిగిపోయినందున, నాటుటకు భూములలో జాప్తి నీరువున్నందున నాట్లు చాలావర్కు ఆలస్యమగుననియు, లేతన పైరున పడుననియు, యిందువల్ల పంట తగ్గుననియు కొన్ని గ్రామాదులకు వరదలు వచ్చినవనియు, భూములు అన్నీ జలమయమైనట్లు వార్తలు తెలిసినవి. 4, 5 రోజుల క్రిందట భూములో వేసిన నాటు అంతా కొట్టుకొని పోయినందున నారుమళ్లు మునిగిపోయి, నారు పనికిరాకపోవుటవల్ల నారుకు కరువువచ్చునని, నాటు సకాలములో పడకపోవుటవల్ల పంట తగ్గి రైతు నష్టపడవలసిన వచ్చునన్నదని, ఆందోళన పడుచున్నారు. (స్వ. వి)

"శ్రీ రామ మూర్తి జలాశ్రయము"

తుంగభద్ర కట్టడమునకు పేరు

ఆంధ్రదేశ సౌభాగ్యరేఖ యనదుంచి నదిరాయలసీమకును, తెలంగాణమునకును విశ్వవ్యాప్తివర్ధకమైన "తుంగభద్ర" ప్రాజెక్టు చిరకాలమునకు నేడు ఫలోన్ముఖమునకు వచ్చినది. ప్రతి ఆంధ్రుడును ఉప్పొంగి తీరును. రాయలసీమలో నాల్గులక్షల యకరములు, తెలంగాణములో రెండు మూడు లక్షల యకరములు (మిగతాది కృష్ణా రాయచూరుకు) మాగాణిలోనికి వచ్చును. ఇంకా మెట్టవ్యవసాయములకు కూడ యీ నీరు ఉపయోగపడును.

ఆంధ్రదేశములోనే కాకుండ భారతవర్షములోని గొప్ప రాజకీయ వేత్తలలో నొకరగు శ్రీ కొంగి వెంకటరామమూర్తి పంతులుగారు తుంగభద్రను సాధించుట గొప్ప ఘనకార్యము. పంతులుగారు తొలుత మైసూరు ప్రభుత్వముతోను, తరువాత నైజాం దొంతనముతోను యింతకాలంలో సమాధానమునకు వచ్చుట వారి ప్రజ్ఞాతిశయమును సూచించును.

ఇట్టి రాజనీతి విశారదుని పేరిట తుంగభద్ర జలాశ్రయకట్టడము యుండవలెను.

సుసర్ల శ్రీరామనృసింహం,
మల్లెల శ్రీరామమూర్తి,
మకాం శికంద్రాబాదు, 5-7-44.

అక్రమలాభాల ఆర్డినెన్సుక్రింద శిక్షలు

నెల్లూరు, జూలై 6: నెల్లూరు తాలూకా లేయూరు గ్రామవాసి శ్రీజి. బాబిరెడ్డిగారు 12800 రూపాయలు విలువగల ధాన్యమునకు లైసెన్సు లేకుండా వ్యాపారం చేసినందుకు నెల్లూరు స్పెషలు మ్యాజిస్ట్రేటు శ్రీ అన్నదేవుల రామచంద్రా రెడ్డిగారు విచారించి రెండువందల రూపాయలు జరిమానాను డిఫెన్సు రూల్సుక్రింద విధించిరి. కట్టకపోయినచో రెండునెలల శిక్ష విధించిరి.

శ్రీ పొగడాల వెంకట సుబ్బయ్యశెట్టిగారు పెట్టూరుమిల్లునుండి కంట్రోలుధర కంటే ఒకఅణా నాలుగుపైసలు (0-1-4) జాస్తిగా అమ్మినారని డిఫెన్సు రూల్సు క్రింద రెండువందల రూపాయలు జరిమానా విధించిరి. చెల్లించనిచో మూడు మాసములశిక్ష విధించి.

తెనాలి కళానంతుల సుజీవన సహకారసంఘ డైరెక్టర్ల సమావేశము

తెనాలి, జూలై 6:— పై సంఘముయొక్క డైరెక్టర్ల సమావేశము శ్రీ బొద్దికూరపాటి సుబ్బారాయుడుగారి అధ్యక్షతన జరిగినది. సదరుసంఘముయొక్క వార్షికోత్సవము, నూతన డైరెక్టర్ల ఎన్నికలు, జిల్లాకోఆపరేటివు రిజిస్ట్రారుగారి సమక్షంలో 11-7-44 వ తేదీన తెనాలి శ్రీ కన్యకాపరమేశ్వరీ సత్రంలో జరుపుటకు తీర్మానించారు. (స్వ. వి.)

చిత్తూరు బోర్డు హైస్కూలు ఉపాధ్యాయుల సంఘస్థాపనము

8 వ తేది సాయంత్రము 6 ఘంటలకు చిత్తూరుబోర్డు హైస్కూలు ఉపాధ్యాయుల సంఘమును డాక్టరు సర్ సి. ఆర్ రెడ్డిగారు ప్రారంభించుచు నుపాధ్యాయులను బోర్డుహైస్కూలుయొక్కయు, వెనుకటి హెడ్‌మాస్టర్ల యొక్కయు ఉన్నతస్థితిని, ప్రాముఖ్యతనూ చిన్నబోనించి, యీకాలపు హెడ్‌మాస్టర్లును, పండితులును నన్ను నావర్గప్రాయులుగా మనస్సునందుంచుకొని తమ విధులను నిర్వహించవలెనని కోరిరి.

C. T. COLLEGE, GUNTUR.

Classes:-Matriculation, Inter, B. A. and B. Sc.
Coaching:-Postal and Personal.
Guarrantee:-Refund of money and coaching till success.
Hostel attached.
Apply with four anna stamp to:—
The Principal, C. T. College, Guntur.

వేజీలు వస్తుగుణప్రకాశిక వెల 5-0-0
1168
ఆయుర్వేదభూషణ, వేటూరి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెనుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగతులు, గొప్పబొమధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపుకొడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసేది.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింథెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరిజైన యెమెరీ
తయారుచేయువారు:—E. K. Dickins, Shevaroy Bauxite Mines, Yercaud P.O.
ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. విదేశములనుండి దిగుమతి చేయబడుచున్న ఉత్కృష్టతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర యీయిమిటేషన్ యెమెరీలన్నను మిళ్ళలో వేరైనది.
"అలిరాక్సు" ఇండియానగర్న సెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటునకు, ఇండియన్ రైల్వేలకును పైమూడవశాఖవారికి సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:
M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

అభివృద్ధి ప్రజాదరణ సూచకము
సౌత్ యిండియా
కో-అపరేటివ్ యిన్సూరెన్సు సొసైటీ లి.
కేవలము సహకార సంస్థ.
జీవితభీమా సౌకర్యములన్ని యొసంగును.
భీమాకుగాని, ప్రాతినిధ్యానికిగాని మాతో సంప్రతించిన మీకు లాభము కలుగును.
హెడ్డాఫీసు: పో. బా. 182, మదరాసు.

తక్కువ ప్రీమియములకు అధిక లాభములు
ఆంధ్ర ఇన్సూరెన్స్ కంపెనీ, లిమిటెడ్
హెడ్ ఆఫీసు. మచిలీపట్టణము—భారత దేశమునందు అంతటను ఆఫీసులు కలవు
అతి తక్కువ వ్యయములు కలిగి (12% మాత్రమే) అతి సమర్థతగల నిర్వాహణసుఘటమున్న భీమా కంపెనీ
అమలులోనున్న వ్యాపారము రు. 2,50,00,000
ఆస్తులు రు. 55,00,000
ఎర్న్. నిబంధనలు మొదలగు మా ప్రత్యేక స్కీములను గురించి వివరములు వ్రాయుడు.
ఆర్గనైజర్లకు, ఇన్‌స్పెక్టర్లకు ఉద్యోగ అవకాశములు గలవు. వివరములకు రాయుండి.
బ్రాంచి మేనేజరు, ఆంధ్ర యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
తంబుచెట్టి వీధి, మదరాసు.

మీ గొంతును, ఊపిరితిత్తులను అంటువ్యాధులనుండి కాపాడుకొనుడు.
దగ్గు, పడిసెము, గొంతునొప్పి బాధలున్న పెప్సు ఆంటిసెప్టిక్ తప్పక పనిచేయును. మీ గొంతులో నానినవెంటనే విలువైన ద్రవమును కర్గించును. ఆద్రవము ఊపిరి పీల్చునపుడు మీ ఊపిరితిత్తులలోనికి ప్రవేశించును. పెప్సు ఎటువంటి పడిసెములనైనను మాన్పును. పెప్సు రొమ్మును, ఊపిరితిత్తులను కాపాడును. పెప్సు గాజు సీసాలలో ప్యాకింగుచేయబడి, సీలు చేయబడును. కార్కుస్క్రూ, ఉపయోగించు విధానము కూడ పంపబడును.
ఏజెంట్లు:
మెస్సర్సు దాదా & కో,
జి. టి. మదరాసు.
ఎప్పుడు పెప్సు వాడండి.
PEPS for COUGHS COLDS & BRONCHITIS
PEPS
విషనివారకమగు ఆయుర్వేద శిక్షలు

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press No. 7, Thambu Chetty Street, G. T., Madras.